**విలేకరులు కావలెను**
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 97003 70499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం|| సెల్ నెం: 97003 70499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | ఆదివారం 13-04-2025 | సంపుటి : 11 | సంచిక : 85 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# ప్రయోగాత్మకంగా ఇంటర్ ఫలితాలు.. విడుదల చేసిన మంత్రి లోకేష్




అమరావతి: ఏపీ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు శనివారం విడుదల అయ్యాయి. ఉదయం 11 గంటలకు ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. విద్యార్థులు వెబ్‌సైట్ ద్వారా ఫలితాలు తెలుసుకోవచ్చని, అలాగే మనమిత్ర వాట్సాప్ నంబరు 9552300009 ద్వారా కూడా ఫలితాలు చూడొచ్చని సూచించారు. ఫోన్‌లో రెండు నిముషాల్లో ఫలితాలు చూసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బెస్ట్ విషెస్ చెబుతూ.. ఇంటర్ ఫలితాలు విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తుకు మార్గం చూపుతాయని లోకేష్ పేర్కొన్నారు.ప్రయోగాత్మకంగా ఇంటర్ ఫలితాలు..అయితే ఈసారి ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ఇంటర్, మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలు విడుదల చేసింది. వాట్సాప్ గవర్నెన్స్(చిప్తజీబిబంజూజూ ఐనీలవతీనిజీనిఇవ)లో హాయ్ (హ్రతి) అని చెప్పడం ద్వారా విద్యార్థులు ఫలితాలు చూసుకోవచ్చు. గతంలో ప్రభుత్వాలు పరీక్షా ఫలితాల విడుదల సందర్భంగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లోనూ ఫలితాలు విడుదల చేసేవి. ఈసారి రొటీన్‌కు భిన్నంగా బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ వెబ్‌సైట్‌లో హ్రబిబిజూ:// తీవబబీశ్రీబిబఎతివ.జీజూ.ఐనీల.తిని ఫలితాలు ఉంచుతామని ప్రభుత్వం వెల్లడించింది. ఏపీ ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ప్రారంభించిన వాట్సాప్ గవర్నెన్స్‌లో విద్యార్థులు ఇంటర్ ఫలితాలు చూసుకోవచ్చు. ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచించారు. వాట్సాప్ గవర్నెన్స్ లో మనమిత్ర చాట్‌లో హాయ్ అని మెసేజ్ చేస్తే చాలు క్షణాల్లో ఫలితాలు కళ్ళముందు కనిపించేటట్లు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఫలితాలను తెలుసుకునేందుకు హాల్ టికెట్ నెంబర్ , డేట్ అఫ్ బర్త్ ఉంటే చాలు. మన మిత్ర వాట్స్ యాప్ నంబర్‌కు 9552300009లో 'హ్రతి' అని కొట్టి కూడా ఫలితాలు తెలుసుకోవచ్చునని మంత్రి లోకేష్ చెప్పారు. అందరికి మంచి ఫలితాలు రావాలని కోరుకుంటూ లోకేష్ బెస్ట్ విషెస్ చెప్పారు.

# బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయానికి 3 నెలలు గడువు.. సుప్రీంకోర్టు సంచలన తీర్పు



న్యూఢిల్లీ: రాష్ట గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై నాలుగు రోజుల క్రితం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేంది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. 415 పేజీలతో కూడిన పూర్తి తీర్పును శుక్రవారం రాత్రి 10.54 గంటలకు సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో ఉంచారు.కాగా, గవర్నర్లు పంపే బిల్లుపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లో కూడిన ధర్మాసం తాజాగా తీర్పునిచ్చింది. ఏదైనా జాప్యం జరిగితే రాష్ట్రపతి భవన్ అందుకు కారణాలను రాష్ట్రాలకు వివరించాలని, నిర్దేశిత గడువులోగా రాష్ట్రపతి నుంచి స్పందన లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలు మాండమస్ రిట్ పిటిషన్ దాఖలు చేయవచ్చని సుప్రీంకోర్టు సుచించింది.రాజ్యాంగంలోని 200వ అధికారణ ప్రకారం మంత్రిమండలి సలహా సూచనల మేరకు గవర్నర్లు తప్పనిసరిగా వ్యవహరించాల్సి ఉంటుందని, రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వ్ చేసే అధికారం గవర్నర్లకు లేదని మార్చి 8న ఇచ్చిన తీర్పులో సుప్రీం ధర్మాసనం తెలిపింది.

## వనజీవి రామయ్య మృతికి ప్రధాని మోదీ సంతాపం!

జీవితాంతం మొక్కలు నాటుతూ వన జీవిగా పేరు తెచ్చుకున్న పద్మశ్రీ వనజీవి రామయ్య గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. అయితే ఆయన మరణ వార్త తెలుసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ వేదికగా సంతాపం తెలిపారు. మొక్కలు నాటి వాటిని జీవితాంతం రక్షించారు. రామయ్య కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి అంటూ పేర్కొన్నారు మోదీ. చెట్లను నాటి, వాటి రక్షణ కోసం వనజీవి రామయ్య తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మోదీ.. రామయ్య అవిశ్రాంత కృషి.. ప్రకృతి పట్ల ప్రేమ, భవిష్యత్తు తరాల పట్ల బాధ్యతను తెలియజేస్తుందన్నారు. కాగా



వనజీవి రామయ్య అంత్యక్రియలు రేపు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. జీవితాంతం మొక్కలు నాటి పెంచిన రామయ్య.. ఇంటి పేరునే వనజీవిగా మార్చుకున్నారు. కోటి మొక్కలు నాటి సరికొత్త చరిత్ర సృష్టించారు. వనజీవి రామయ్య మృతిపై పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. చెట్ల ప్రేమికుడు రామయ్య మృతిపై ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. చెట్లను నాటి, వాటి రక్షణ కోసం వనజీవి రామయ్య తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు.

# వారికి కీలక బాధ్యతలు అప్పగిస్తాం.. మంత్రి నారాయణ కీలక ప్రకటన



అమరావతి: ఏపీలోని మున్సిపల్ కమిషనర్లతో ఇవాళ(శనివారం) మంత్రి నారాయణ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, రీజినల్ డైరెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్లు ఉదయం 6 గంటల నుంచే కచ్చితంగా క్షేత్రస్థాయి పర్యటన చేయాలని ఆదేశించారు. పారిశుధ్యం, తాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి నారాయణ అన్నారు.డ్రైయిన్లు పూడిక తీత వెంటనే ప్రారంభించాలని మంత్రి నారాయణ ఆదేశించారు. తాను కూడా మున్సిపాలిటీల్లో ఉదయమే ఆకస్మిక తనిఖీలు చేస్తానని స్పష్టం చేశారు. మెరుగైన పారిశుధ్యం కోసం అవసరమైన స్వీపింగ్ మెషీన్లు,ఇతర యంత్రాలను కొత్తగా కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఆరోగ్య కారణాలతో క్షేత్ర స్థాయి పర్యటన చేయలేని అధికారులకు డైరెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు అప్పగిస్తామని అన్నారు. మున్సిపల్ శాఖ అధికారులు క్షేత్ర స్థాయి పర్యటన చేయాల్సిన బాధ్యత ఉందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# వక్ఫ్ చట్టం అమలు చేయం... అల్లర్లకు దిగొద్దు: మమతా బెనర్జీ

కోల్‌కతా: కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన నూతన వక్ఫ్ చట్టాన్ని పశ్చిమబెంగాల్‌లో అమలు చేసే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోసారి స్పష్టం చేశారు. ప్రజలు ప్రశాంతంగా ఉండాలని, ఎలాంటి ఆందోళనలు, అల్లర్లకు పాల్పడవద్దని, అల్లర్లను ప్రోత్సహించవద్దని పిలుపునిచ్చారు. వక్ఫ్ సవరణణ చట్టానికి వ్యతిరేకంగా



పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబ ాద్‌లో శుక్రవారం హింసాత్మక ఘటనలు చేటుచేసుకోవడంతో సామాజిక మాధ్యమం "ఎక్స్"లో రాష్ట్ర ప్రజలకు మమత తాజా సందేశం ఇచ్చారు."వక్ఫ్ చట్టం విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి చాలా స్పష్టంగా ఉంది. ఈ చట్టానికి మేము మద్దతీయడం లేదు. మన రాష్ట్రంలో ఈ చట్టం అమలు కాదు. ఇంక అల్లర్లు దేనికోసం?" అని మమతా బెనర్జీ ప్రశ్నించారు. అన్ని మతాల ప్రజలు ప్రశాంతంగా, సంయమనంతో ఉండాలని ఆమె కోరారు. మతం పేరుతో ఎలాంటి అనుచిత పనులకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్క ప్రాణం విలువైనదేనని, రాజకీయాల కోసం అల్లర్లను ప్రోత్సహించవద్దని, అల్లర్లు సృష్టించే వాళ్లు సమాజానికి హాని చేస్తున్నారనే విషయం గుర్తుంచుకోవాలని అన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ ఎగ్జామ్స్.. ఫీజు చెల్లింపుకు తుది గడువు ఇదే



అమరావతి, ఏప్రిల్ 12: ఏపీలో ఇంటర్ పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి. ఇంటర్ ఫస్ట్, సెకండియర్ ఫలితాలను ఒకేసారి రిలీజ్ అయ్యాయి. ఈ పరీక్షల్లో పదేళ్లలో కంటే అత్యధిక శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యింది. ఇదిలా ఉండగా.. ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ఇంటర్మీడియట్ బోర్డు కీలక సమాచారం ఇచ్చింది. ఈ పరీక్షల్లో ఫెయిల్ అయిన స్టూడెంట్స్ సప్లిమెంటరీ పరీక్షలు 2025) రాయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలపై ఇంటర్ బోర్డు అధికారులు ముఖ్య ప్రకటన చేశారు. సప్లిమెంటరీ పరీక్షలు ఎప్పటి నుంచి మొదలవుతాయి.. ఫీజు చెల్లింపు గడువు వంటి వివరాలను ఇంటర్ బోర్డు అధికారులు వెల్లడించారు. అవేంటో ఇప్పుడు చూద్దాం.మే 12 నుంచి ఏపీ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ జరుగనుంది. మే 12 నుంచి 20 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు ఇంటర్మీడియెట్ బోర్డు అధికారులు. ఈ పరీక్షను రాసేందుకు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఫెయిల్ అయిన విద్యార్థులు ఏప్రిల్ 15 వరకు సప్లెమెంటరీ పరీక్షల కోసం ఫీజు చెల్లించాల్సిందిగా బోర్డు తెలిపింది. ఏప్రిల్ 22 వరకు చివరి తేదీగా ప్రకటించింది. అలాగే సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరుగనున్నాయి.

# బీజేపీపై కుట్రలు.. పురందేశ్వరి షాకింగ్ కామెంట్స్

విజయవాడ: అంబేద్కర్ రాజ్యాంగం మారుస్తారని మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ నేతలు దుష్ప్రచారం చేశారని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ హయాంలోనే రాజ్యాంగంలో ఎక్కువసార్లు సవరణలు జరిగాయని చెప్పారు. ముస్లింల ఓటు బ్యాంకును దృష్టిలో ఉంచుకుని స్వార్థంతో కాంగ్రెస్ నేతలు మోదీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. బీజేపీ రాజ్యాంగంలో 22 సవరణలు చేసినా అది వివిధ వర్గాల అభ్యున్నతికి చేసినవేనని తెలిపారు. సామాజిక న్యాయం కోసం ఈ నిర్ణయాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్నారని చెప్పారు. విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో ఇవాళ (శనివారం) అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే. అరుణ, బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, సోమువీర్రాజు, దయాకర్ రెడ్డి, గుడిసె దేవానంద్, విల్సన్,



తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దగ్గుబాటి పురంధేశ్వరి మీడియాతో మాట్లాడారు. ఈనెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా బూత్ లెవల్‌లో కార్యక్రమాలు చేపట్టామని దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ కృషి చేశారని చెప్పారు. అన్ని వర్గాల వారికి సమాన న్యాయం అందించడం అంబేద్కర్ లక్ష్యమని చెప్పారు. అదే ఆదర్శంగా బీజేపీ ప్రజల కోసం పని చేస్తోందని అన్నారు. 2014లో బీజేపీపై కాంగ్రెస్ నేతలు విష ప్రచారం చేశారని మండిపడ్డారు. నిజానికి అంబేద్కర్‌కు గౌరవించి సమున్నత స్థానం కల్పించింది బీజేపీనేనని ఉద్ఘాటించారు. ఆయనను గతంలో అవమానించి, రాజీనామా చేసేలా చేసిన చరిత్ర ఎవరిదో అందరికీ తెలుసునని చెప్పారు. భారతరత్న పార్లమెంటులో అంబేద్కర్ చిత్ర పటం పెట్టినా, ఐదు ప్రాంతాలను పంచ్ తీర్థ్‌గా , ఆయన నివాసాన్ని బీజేపీ అభివృద్ధి చేసిందని అన్నారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కోసం రాజ్యాంగం మారుస్తామని డీకే శివకుమార్ చెప్పడం సరికాదని అన్నారు. భారత రాజ్యాంగం వల్లే బీసీగా ఉన్న తాను ప్రధానిగా అయ్యానని మోదీ చెప్పారని గుర్తుచేశారు. ఈ అంశాలను ప్రజలకు వివరించేందుకు తమ సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు విషయ పరిజ్ఞానం పెంచుకుని ప్రజలకు వివరించాలని దగ్గుబాటి పురంధేశ్వరి విజ్ఞప్తి చేశారు.

# కులాలు, మతాల మధ్య చిచ్చుపెడితే.. మంత్రి కొల్లు రవీంద్ర మాస్ వార్నింగ్..

అమరావతి: కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఏపీ ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. సాక్షి ఛానెల్, పత్రికలో తప్పుడు కథనాలు ప్రసారం చేయిస్తూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో క్రైస్తవులు, ముస్లింలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అందుకు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి, తిరుమలలో గోవుల మృతి అంశాలను వాడుకుంటున్నారని మంత్రి కొల్లు మండిపడ్డారు.అందులో భాగంగానే టీటీడీ ప్రతిష్టను దిగజార్చేందుకు టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పన్నాగాలు పన్నుతున్నారని మంత్రి కొల్లు ఆరోపించారు. 100 గోవులు మృతిచెందాయంటూ ఎస్వీ గోశాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు. అన్యమంత అనుసరిస్తూ నాస్తికుడిగా చెప్పుకునే కరుణాకర్ రెడ్డి.. టీటీడీపై చేయని కుట్రలు లేవని మంత్రి కొల్లు నిప్పులు చెరిగారు. తాళిబొట్ల కుంభకోణం, ప్లాస్మా టీవీల కుంభకోణం, డాలర్ల మాయంతోపాటు అధికారాన్ని అడ్డుపెట్టుకుని భూమన నిధులు సైతం దారి మళ్లించారని ఆరోపించారు.టీటీడీ ఛైర్మన్‌గా తిరుమలలో బస్ టికెట్లపై అన్యమత ప్రకటనలు రాయించిన ఘన చరిత్ర భూమనదని భగ్గుమన్నారు కొల్లు రవీంద్ర.

# సంపాదకీయం

ఆదివారం 13-04-2025

## ఎట్టకేలకు భారత్ కు రాణా...

### మోడీ దౌత్య ఫలితం

ముంబయి దాడుల నిందితుడు తహవ్వుర్‌రాణాను అమెరికా భారత్‌కు అప్పగించింది.ముంబయి దాడులకు బాధ్యుడైన తహవ్వుర్ రాణాను అమెరికా అప్పగించిందని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) తెలిపింది.అప్పగింత ప్రక్రియ ప్రారంభం కావడానికి ముందు రాణా.. అమెరికాలో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారని ఎన్ఐఏ తెలిపింది. తేదీ 26 నవంబర్ 2008, ముంబైలో ఉగ్రవాద దాడి జరిగిన రోజు ఇదే. ఈ దాడి జరిగి దాదాపు 17 సంవత్సరాలు అయ్యింది. కానీ ఈ కుట్రలో నిందితులైన చాలా మందికి ఇంకా శిక్ష పడలేదు. ముంబై ఉగ్రవాద దాడుల సూత్రధారి తహవ్వూర్ రాణాను ఎట్టకేలకు అమెరికా నుండి భారతదేశానికి తీసుకువచ్చారు. ఇప్పుడు ఈ ఉగ్రవాద దాడిని ఎలా చేశారు..? ఏ కుట్ర పన్నారో త్వరలో బయటపడనుంది. కుట్ర వెనుక దాగి ఉన్న అన్ని రహస్యాలు బయటపడతాయి.ముంబై దాడుల ప్రధాన నిందితుడు తహవూర్ రాణాను ఎన్ఐఏ అధికారులు పాటియాలా హౌస్ కోర్టులో హాజరుపరిచారు. అక్కడి నుంచి ఎన్ఐఏ అతని 18 రోజుల కస్టడీకి తీసుకుంది. నిందితుడు తహవూర్ రాణా అమెరికాలో నివసిస్తున్న పాకిస్తానీ పౌరుడు. రాణాను ఉరితీయాలనే డిమాండ్ ఉంది. అయితే భారతదేశంలో రాణా తరుపున కేసును వాదించడానికి, అతనిని ఉరి నుండి కాపాడటానికి, న్యాయవాది పియూష్ సచ్‌దేవా వకల్తా పుచ్చుకున్నాడు. రాణాకు చట్టపరంగా ఉన్న దారులన్నీ మూసుకుపోవడంతో ఆయన అప్పగింత సాధ్యపడిందని తెలిపింది.తహవ్వూర్ రాణా 2013లో ఆయన స్నేహితుడు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీతో కలిసి ముంబై దాడులకు పాల్పడినందుకు, డెన్మార్క్‌లో దాడికి ప్రణాళిక వేసినందుకు అమెరికాలో ఆయన దోషిగా తేలారు.ఈ కేసుల్లో, తహవ్వూర్ హుస్సేన్ రాణాకు అమెరికా కోర్టు 14 సంవత్సరాల జైలు శిక్ష విధించింది.భారీగా ఆయుధాలు ధరించి శిక్షణ పొందిన పది మంది లష్కరే తోయిబా ఉగ్రవాదులు 2008 నవంబర్ 26న ముంబయిలోని అనేక ప్రదేశాలు, ప్రసిద్ధ భవనాలపై దాడులు చేశారు. ఈ దాడులు నాలుగు రోజుల పాటు కొనసాగాయి. 160 మందికి పైగా మరణించారు.ముంబయి నగరం 2008 నవంబర్ 26వ తేదీ రాత్రి, అకస్మాత్తుగా తుపాకీ కాల్పుల శబ్దంతో దద్దరిల్లింది. దాడి చేసిన వ్యక్తులు ముంబయిలోని రెండు ఫైవ్ స్టార్ హోటళ్ళు, ఒక ఆసుపత్రి, రైల్వే స్టేషన్లు, ఒక యూదు కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకున్నారు.మొదట్లో ఇంత పెద్ద దాడి జరుగుతుందని ఎవరూ ఊహించలేదు. కానీ క్రమంగా దాడి తీవ్రత అర్థమయింది.నవంబర్ 26వతేదీ రాత్రి, ఉగ్రవాద నిరోధక దళం చీఫ్ హేమంత్ కర్కరే సహా ముంబయి పోలీసు ఉన్నతాధికారులు కూడా ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయారు.లియోపోల్డ్ కేఫ్, ఛత్రపతి శివాజీ టెర్మినల్ వద్ద ప్రారంభమైన ఈ మారణకాండ తాజ్ మహల్ హోటల్ వద్ద ముగిసేలోపు దీనిని ఆపేందుకు భద్రతా సిబ్బందికి 60గంటల సమయం పట్టింది. 160మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.దాడిచేయడానికి వచ్చినవారు రెండు గ్రూపులుగా విడిపోయినట్టు ముంబయి పోలీసులు, దర్యాప్తు అధికారులు చెప్పారు.వీరిలో ఇద్దరు వ్యక్తులు లియోపోల్డ్ కేఫ్‌లోకి చేరుకుని విచక్షణారహితంగా కాల్పులు జరిపారు.ఈ కేఫ్‌కి ఎక్కువగా విదేశీయులు వస్తుంటారు.అక్కడ ఉన్న ప్రజలకు ఏం జరుగుతుందో అర్థమయ్యేలోపే వారు విచక్షణారహితంగా తూటాలు పేల్చి అక్కడి నుంచి పారిపోయారు.అధికారిక గణాంకాల ప్రకారం, లియోపోల్డ్ కేఫ్‌లో జరిగిన కాల్పుల్లో 10 మంది మరణించారు.దేశంలో అత్యంత రద్దీగా ఉండే రైల్వే స్టేషన్లలో.. ముంబయిలోని ఛత్రపతి శివాజీ టెర్మినస్ కూడా ఒకటి .ఆ సమయంలో అక్కడ పెద్ద సంఖ్యలో ప్రయాణికులు ఉన్నారు.దుండగులు ఒక్కసారిగా విచక్షణారహితంగా తూటాలు పేల్చారు.ఈ కాల్పుల్లో అజ్మల్ అమీర్ కసబ్, ఇస్మాయిల్ ఖాన్ పాల్గొన్నారని దర్యాప్తు అధికారులు తెలిపారు.తరువాత అజ్మల్ అమీర్ కసబ్ పట్టుబడ్డారు కానీ ఇస్మాయిల్ ఖాన్ చనిపోయారు.ఈ కాల్పుల్లో 58 మంది మరణించారు.పెద్దమొత్తంలో మందుగుండు సామగ్రితో దుండగులు ఈ హోటల్‌లోకి ప్రవేశించారు.ఆ సమయంలో అక్కడ 350 మందికి పైగా ఉన్నారని భావిస్తున్నారు.వారిలో చాలా మందిని దుండగులు బందీలుగా చేసుకున్నారు.దాడి చేసిన ఇద్దరు దుండగులను జాతీయ భద్రతా దళ సిబ్బంది హతమార్చారు.తాజ్ మహల్ హోటల్‌లో చెలరేగిన అగ్నిప్రమాదం ప్రజల గుండెల్లో అలానే ఉంది.కాల్పులు, పేలుళ్ల మధ్య, తాజ్ మహల్ హోటల్ కాలిపోవడాన్ని వారింకా మరచిపోలేరు.ఈ భవనం 105 సంవత్సరాల పురాతనమైనది.గేట్ వే ఆఫ్ ఇండియా సమీపంలో ఉన్న ఈ హోటల్‌కి ఎక్కువగా విదేశీ పర్యటకులు వస్తుంటారు. ఇక్కడి నుంచి సముద్ర తీరం కూడా కనిపిస్తుంది.హోటల్‌పై దాడి జరిగినప్పుడు, భోజన సమయం కావడంతో అక్కడ చాలా మంది గుమిగూడి ఉన్నారు. అప్పుడు దుండగులు అకస్మాత్తుగా కాల్పులు మొదలుపెట్టారు.ప్రభుత్వ గణాంకాల ప్రకారం, తాజ్ మహల్ హోటల్‌లో 31 మంది మరణించారు.దాడి చేసిన నలుగురు వ్యక్తులు భద్రతా సిబ్బంది చేతిలో చనిపోయారు.కామా హాస్పిటల్ అనేది ఓ చారిటీ ఆసుపత్రి, దీనిని 1880లో ఒక సంపన్న వ్యాపారవేత్త నిర్మించారు.ముంబయి పోలీసుల కథనం ప్రకారం, నలుగురు దుండగులు ఒక పోలీసు వ్యాన్‌ను హైజాక్ చేసి, ఆపై ఆపకుండా కాల్పులు జరిపారు.ఈ క్రమంలో వారు ఆసుపత్రిలోపలికి కూడా ప్రవేశించారు.ఆసుపత్రి బయట జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఉగ్రవాద నిరోధక దళం అధిపతి హేమంత్ కర్కరే, ముంబయి పోలీసులకు చెందిన అశోక్ కామ్టే, విజయ్ సలాస్కర్ మరణించారు.

# పద్మశ్రీ వనజీవి రామయ్య కన్నుమూత

## .. ప్రముఖుల సంతాపం





ఖమ్మం: పద్మశ్రీ అవార్డ్ గ్రహీత, వనజీవి రామయ్య (85) కన్నుమూశారు. గత కొంతకాలంగా రామయ్య అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఇవాళ (శనివారం) తెల్లవారుజామున ఇంట్లో స్పృహ లేకుండా ఉంటే దగ్గరలోని ఆర్ఎంపీకి చూయించి ప్రభుత్వ ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తీసుకువచ్చారు ఆస్పత్రిలో చికిత్స అందిస్తుండగానే రామయ్య చనిపోయారు. కోటి మొక్కలకు పైగా వనజీవి రామయ్య, జానకమ్మ దంపతులు నాటారు. కోటికి పైగా మొక్కలను నాటి వనజీవి రామయ్య చరిత్ర సృష్టించారు. . మొక్కలను పెంచాలని చిన్నతనం నుంచే ప్రచారం చేశారు. మొక్కలు నాటుతూ దరిపల్లి రామయ్య అలియాస్ వనజీవి రామయ్య సేవ చేశారు. వనజీవి రామయ్యకు నలుగురు పిల్లలు.. వారిలో ముగ్గురు అబ్బాయిలు, ఒక అమ్మాయి ఉన్నారు. వనజీవి రామయ్య భార్య పేరు జానకమ్మ.రామయ్య చేసిన సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి 2018లో పద్మశ్రీతో సత్కరించింది. రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును వనజీవి రామయ్య ఢిల్లీలో అందుకున్నారు. వనజీవి రామయ్య ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లికి చెందిన వారు. ప్రభుత్వ, ప్రైవేటు అవార్డులు, 3వేల షీల్డ్‌లను వనజీవి రామయ్య పొందారు. రామయ్య మృతితో ప్రకృతి ప్రేమికులు శోక సంద్రంలో మునిగిపోయారు. రామయ్యను కడసారి చూడటానికి ప్రకృతి ప్రేమికులు, ప్రజలు రెడ్డిపల్లిలోని ఆయన ఇంటికి తరలి వస్తున్నారు. పలువురు రాజకీయ నేతలు రామయ్యకు నివాళి అర్పిస్తున్నారు.

నేటి తరానికి వనజీవి రామయ్య ఆదర్శప్రాయుడు: ఏపీ సీఎం చంద్రబాబు

పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి వార్త తెలిసి తీవ్ర విచారానికి లోనయ్యానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఒక వ్యక్తిగా ఉండి... పర్యావరణ పరిరక్షణకు కోటి మొక్కలు నాటిన రామయ్య కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. నేటి తరానికి రామయ్య ఆదర్శప్రాయుడని అభివర్ణించారు. ఆయన మరణం పర్యావరణ పరిరక్షణ ఉద్యమానికి తీరని లోటని చెప్పారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వనజీవి రామయ్య ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

వనజీవి రామయ్య పర్యావరణ పరిరక్షణకు పాటుపడ్డారు:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ప్రకృతి పర్యావరణం లేనిదే మానవ మనుగడ లేదనే సిద్ధాంతాన్ని బలంగా నమ్మిన వ్యక్తి వనజీవిగా పేరుగాంచిన దరిపల్లి రామయ్య అని స్మరించుకున్నారు. ఒక వ్యక్తిగా మొక్కలు నాటడం ప్రారంభించి మొత్తం సమాజాన్ని ప్రభావితం చేశారని తెలిపారు. రామయ్య మృతి సమాజానికి తీరని లోటని అన్నారు. కుటుంబ సభ్యులకు సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం తెలిపారు. పర్యావరణ రక్షణకు పాటుపడుతూ తన జీవితాన్ని అంకితం చేసిన రామయ్య ఆత్మకు నివాళి అర్పిస్తున్నానని అన్నారు. రామయ్య సూచించిన మార్గం నేటి యువతకు ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు.

**వనజీవి రామయ్య ప్రకృతి ప్రేమికుడు :వెంకయ్య నాయుడు**

ప్రకృతి ప్రేమికుడు, కోటికి పైగా మొక్కలను నాటి వనాన్ని ఇంటిపేరుగా మార్చుకున్న వనజీవి రామయ్య శనివారం తుది శ్వాస విడిచారని తెలిసి చాలా విచారిస్తున్నానని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా వెంకయ్య నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. చిన్ననాటి నుంచే మొక్కలపై మక్కువ పెంచుకున్న దరిపల్లి రామయ్య, వాటి ప్రాధాన్యాన్ని ప్రచారం చేస్తూ జీవితమంతా మొక్కలు నాటడానికి, వాటిని సంరక్షించడానికి అంకితం చేసి స్ఫూర్తిదాయకంగా నిలిచారని తెలిపారు. ప్రకృతిని రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుందన్న సనాతన ధర్మాన్ని విశ్వసించి ఆచరణలో పెట్టిన గొప్ప వ్యక్తి పద్మశ్రీ రామయ్య అని కొనియాడారు. మొక్కలు నాటే మహత్కార్యంలో సహధర్మచారిణిగా పాలుపంచుకున్న రామయ్య సతీమణి జానకమ్మకి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామయ్య ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని వెంకయ్య నాయుడు అన్నారు.

**వనజీవి రామయ్య పర్యావరణ పరిరక్షణకు జీవితాన్ని అంకితం చేశారు: కిషన్‌రెడ్డి**

వనజీవి రామయ్య మృతిపట్ల కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఇంటిపేరును వనజీవిగా మార్చుకుని పర్యావరణ పరిరక్షణకు జీవితాన్ని అంకితం చేసిన.. పద్మశ్రీ రామయ్య స్వర్గస్తులయ్యారని తెలిసి తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలను చేరుకునే క్రమంలో వనజీవి రామయ్య జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. భవిష్యత్ తరాలకు భవ్యమైన జీవితాన్ని అందించే లక్ష్యంతో కోటికి పైగా మొక్కలు నాటారని తెలిపారు. వనజీవి రామయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు కిషన్ రెడ్డి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

**పర్యావరణ యోధుడు వనజీవి రామయ్య: మంత్రి నారా లోకేష్**

అమరావతి: వనజీవి రామయ్య మరణం బాధాకరమని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సంతాపం వ్యక్త చేశారు. "వృక్షో రక్షతి రక్షితః" అన్న రామయ్య జీవన సందేశమే ఆయన జీవిత సారాంశమని స్మరించుకున్నారు. చెట్లను మన వంశపారంపర్యంగా భావించి, వాటిని సంరక్షించడం ద్వారా మన భవిష్యత్తును కాపాడతామని చెప్పిన ఆయన, అసలైన పర్యావరణ యోధుడు అని అభివర్ణించారు. ఆయన శ్రమ, త్యాగం వల్ల ఎన్నో వేల ఎకరాల అడవులు పునరుద్ధరించబడ్డాయని తెలిపారు. పద్మశ్రీ అవార్డు ఆయన సేవలకు ఒక గుర్తింపు మాత్రమే, కానీ ఆయన చూపించిన మార్గం ఎన్నో తరాలకు ప్రేరణగా నిలుస్తుందని ఉద్ఘాటించారు. మనందరం ఆయన చూపించిన మార్గాన్ని అనుసరిస్తేనే రామయ్యకు నిజమైన నివాళి అవుతుందని చెప్పారు. వారి కుటుంబ సభ్యులకు మంత్రి నారా లోకేష్ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

వనజీవి రామయ్య ప్రకృతి ప్రేమికుడు :మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం: పద్మశ్రీ వనజీవి రామయ్య అకాల మృతి పట్ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. పర్యావరణ హితం కోసం కోటి మొక్కలు నాటి ఇంటి పేరునే వనజీవిగా మార్చుకున్న ప్రకృతి ప్రేమికుడు వనజీవి రామయ్య అని కొనియాడారు. రామయ్య కుటుంబ సభ్యులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

వనజీవి రామయ్య జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి: మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం: పద్మశ్రీ అవార్డు గ్రహించిన దరిపల్లి రామయ్య మృతి రాష్ట్రానికి, దేశానికి తీరని లోటు అని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఇంటి పేరును వనజీవిగా మార్చుకొని, కోటికి పైగా మొక్కలు నాటి రికార్డులు సృష్టించారని అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణకు అంకితమై ఆరున్నర దశాబ్దాలుగా ఆయన హరిత యాత్రను కొనసాగించారని కొనియాడారు. అనారోగ్య సమస్యలు వేధించినా మొక్కలు నాటే ఉద్యమాన్ని మాత్రం ఆపలేదని ఉద్ఘాటించారు. వారి జీవితం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి అని అభివర్ణించారు. దార్శనికుడు రామయ్య నేడు మన మధ్య లేకపోవడం బాధాకరమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విచారం వ్యక్తం చేశారు.

**వనజీవి రామయ్య మొక్కలను బిడ్డలవలే పెంచారు: హరీష్‌రావు**

ప్రకృతి ప్రేమికుడు, హరిత స్వాప్నికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దరిపెల్లి రామయ్య మృతి తీరని లోటు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తెలిపారు. ఇవాళ(శనివారం) సంతాపం ప్రకటిస్తూ ప్రకటన విడుదల చేశారు. రామయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వృక్షో రక్షతి రక్షితః అన్న సిద్ధాంతాన్ని రామయ్య త్రికరణ శుద్ధిగా ఆచరించి, మొక్కలను బిడ్డలవలే పెంచారని కొనియాడారు. ఇంటిపేరునే వనజీవిగా మార్చుకొని కోట్లాది మొక్కలకు ప్రాణం పోశారని తెలిపారు. పర్యావరణ హితమే తన ఊపిరిగా భావించిన ఆయన, ఆరోగ్యం సహకరించకున్నా మొక్కలు నాటే ఉద్యమాన్ని మాత్రం ఆపలేదని స్మరించుకున్నారు. వారి జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి అని ఉద్ఘాటించారు. అలాంటి గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య నేడు మన మధ్య లేకపోవడం బాధాకరమని హరీష్‌రావు పేర్కొన్నారు.

# బీసీల రిజర్వేషన్ పితామహుడు బిపి మండల్

## -నేడు ఆయన వర్ధంతి

వెనుకబడిన వర్గాల నుండి ఒక చదుకున్న వ్యక్తి తను వచ్చిన సమాజం అభివృద్ధి గురించి నిస్వార్థంగా , నిబద్ధతతో పని చేస్తే ఎలాంటి మార్పు ఉంటుందో ఉదాహరణే బీపీ. మండల్ జీవితం. బిందేశ్వరి ప్రసాద్ మండల్ భారతదేశ పార్లమెంటు సభ్యుడు, మాజీ బీహార్ ముఖ్యమంత్రి ,సంఘ సంస్కర్త. అతను రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్ (మండల్ కమిషన్ గా సుపరిచితం) కు చైర్మన్ గా వ్యవహరించాడు. అతను ఉత్తర బీహార్ లోణి సహర్సా లో అత్యంత ధనుకులైన యాదవ్ జమిందారీ (భూస్వాములు) కుటుంబం లో జన్మించాడు. కమిషన్ భారతదేశంలోని ప్రజలలో ఒక భాగాన్ని "అదర్ బేక్ వర్డ్ క్లాసెస్"(ఓబీసీ) (ఇతర వెనుకబడిన కులాలు) గా నివేదిక ప్రకారం నివేదించింది. భారతీయ రాజకీయాల్లో తక్కువగా ఉన్న, బలహీన వర్గాల కోసం పాలసీపై తీవ్రమైన చర్చ ప్రారంభమైంది. బి.పి. మండల్ ( బిందేశ్వరి ప్రసాద్ మండల్ ) బీహార్ లోని బనారస్ లోని ఒక యాదవ్ కుటుంబంలో 1918 ఆగస్టు 25న జన్మించాడు.. మాధేపురా జిల్లాలోని మోరో గ్రామంలో పెరిగాడు. మండేపురంలో మండల్ తన ప్రాథమిక విద్యని , దర్భాంగాలో ఉన్నత పాఠశాల విద్యని పూర్తి చేసాడు. 1930 లలో పాట్నా కాలేజీలో ఇంటర్మీడియేట్ పూర్తి చేసిండు. ఆ తరువాత పై చదువులకై అతను ప్రెసిడెన్సీ కళాశాల కలకత్తాలో చేరిండు. దురదృష్టవశాత్తు, ఇంట్లో కొన్ని అనివార్యమైన పరిస్థితుల కారణంగా, అతను తన చదువుని విడిచిపెట్టవలసి వచ్చింది.మండల్ తన 23 వయేటా జిల్లా కౌన్సిల్ కి ఎన్నికయ్యాడు. 1945-51 మధ్య కాలములో మాధేపుర డివిజన్ లో జీతం తీసుకోకుండానే జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ గా పని చేసాడు. అతని రాజకీయ జీవితం భారత జాతీయ కాంగ్రెస్ తో మొదలైంది. 1952 లో మొదటిసారి బీహార్ అసెంబ్లీకి శాసనసభ్యునిగా ఎన్నికయ్యాడు. అధికార పక్షములో ఉండి బీహార్ లోని బలహీనవర్గ కుర్మీలపై అగ్రవర్ణ రాజుపుత్రులు దాడి చేయడాన్ని నిరసించాడు. 1965 లో తన నియోజకవర్గంలో భాగంగా ఉన్న గ్రామమైన పామాలో మైనారిటీలు, దళితులపై పోలీసులు చేస్తున్న అత్యాచారాలపై మాట్లాడాలని కోరుకున్నప్పుడు అధికార పక్షములో ఉండి ఈ అంశంపై మాట్లాడకూడదని ముఖ్యమంత్రి ఆదేశిస్తే తన మనస్సాక్షిని చంపుకోలేక తను నమ్మిన విలువల కోసం ప్రతిపక్ష పాత్ర నిర్వహించడానికి సిద్ధమై సంయుక్త సోషలిస్ట్ పార్టీ (ఎస్.ఎస్.పి) లో చేరాడు. ఎస్.ఎస్.పి రాష్ట్ర పార్లమెంటరీ బోర్డు ఛైర్మన్ గా నియమించబడ్డాడు.1967 లో జరిగిన ఎన్నికలలో ఎస్.ఎస్.పి అభ్యర్థుల ఎంపికపై ఆయన చేసిన కృషి, ఆయన ప్రచారం వల్ల 1962 లో కేవలం 7 సీట్లు కల ఆ పార్టీకి 1967 లో 69 సీట్లు వచ్చాయి. బీహార్లో మొట్టమొదటి కాంగ్రెస్ యేతర ప్రభుత్వం ఏర్పడింది. అతను పార్లమెంటు సభ్యుడు అయినప్పటికీ మంత్రివర్గంలో చేర్చారు. ఆరోగ్య శాఖ మంత్రిగా పని చేసాడు. కానీ పార్టీలో, ప్రభుత్వములో కొన్ని విబేధాలు రావడముతో కాంగ్రెస్ పార్టీ బయటి నుండి మద్దతు ఇవ్వడంతో 1968 ఫిబ్రవరి 1 న అతను బీహార్ రాష్ట్ర రెండవ బీసీ ముఖ్యమంత్రిగా పదవీ భాద్యతలు స్వీకరించాడు. కాంగ్రెస్ పార్టీ మద్దతు తీసుకుంటూనే రాజీ పడకుండా రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతల అవినీతిపై అయ్యర్ కమిషన్ వేసి విచారణ చేయించాడు. ఆ కమిషన్ నివేదికను బయలుపరచకుండా అప్పటి ప్రధాని ఇందిరాగాంధి స్వయంగా ఒత్తిడి తీసుకవచ్చింది.

## 6 వేల మందిని రికార్డుల్లో చంపేసిన ట్రంప్ సర్కార్

వాషింగ్టన్ : అమెరికాలో నివసిస్తున్న ఆరు వేల మంది వలసదారులను ట్రంప్ ప్రభుత్వం రికార్డుల్లో చంపేసింది. వారంతా జీవించి ఉన్నప్పటికీ అధికారులు మాత్రం రికార్డుల్లో మరణించినట్లు అప్‌డేట్ చేశారు. దీనితో వారి సోషల్ సెక్యూరిటీ నంబర్ ఆటోమేటిక్‌గా రద్దు అవుతుంది. అమెరికాలో సోషల్ సెక్యూరిటీ నంబర్ తప్పనిసరి. అమెరికా పౌరులతో పాటు తాత్కాలికంగా ఆశ్రయం కోసం వచ్చినవారికీ ప్రభుత్వం ఈ నంబర్ కేటాయిస్తుంది. ఈ సోషల్ సెక్యూరిటీ నంబర్ లేదంటే వారి జీవించి ఉన్నా కూడా మరణించినట్లుగానే పరిగణిస్తారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రయోజనాలూ పొందే అవకాశం వారికి ఉండదు. అంతే కాదు, ఉద్యోగం కానీ, ఏదైనా చిన్నపాటి పని కానీ చేసుకునే వీలు ఉండదు. వలసదారులు తమంతట తామే అమెరికాను విడిచి వెళ్లిపోయేలా చేసేందుకు అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.పొమ్మనలేక పొగ బెట్టినట్లు అనేది తెలుగు సామెత. కానీ, ట్రంప్ సర్కార్ మాత్రం పొమ్మనే పొగ పెట్టినట్లు ఇలా రికార్డుల్లో వలసదారులను చంపేసింది. బైడెన్ సర్కార్ అమలు చేసిన పలు కార్యక్రమాల ద్వారా సుమారు 90 వేల మంది వలసదారులు అమెరికాలో అడుగు పెట్టారని అధికారులు తెలియజేశారు. వారందరూ తాత్కాలిక ఆశ్రయం కోరి వచ్చినవారేనని అధికారులు తెలిపారు. అయితే, గడువు ముగిసినప్పటికీ వారు స్వదేశానికి తిరిగి వెళ్లలేదని, అమెరికాలోనే ఉంటున్నారని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో వారందరినీ వెతికి పట్టుకుని వెనుకకు పంపడం శ్రమతో కూడుకున్నదని అధికారులు చెప్పారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ రికార్డుల్లో వారు చనిపోయినట్లు నమోదు చేస్తే సోషల్ సెక్యూరిటీ నంబర్ రద్దు అయి వారు తమ అంతట తామే అమెరికాను వీడుతారని అధికారులు భావిస్తున్నారు. ఇందులో భాగంగానే తాజాగా ఆరు వేల మంది వలసదారులను రికార్డుల్లో మరణించినట్లుగా నమోదు చేశారు.

# ఫామ్ హౌస్ నుంచే రాజకీయాలు

హైదరాబాద్, ఏప్రిల్ 12, ప్రజలు మార్పు కోరుకుంటేనే అధికారంలోకి వస్తామని మాత్రమే బీఆర్ఎస్ నేత కేసీఆర్ బలంగా నమ్ముతున్నట్లుంది. అందుకే దాదాపు పదిహేడు నెలల నుంచి ఆయన ఫాం హౌస్ కే పరిమితమయ్యారు. జనంలోకి పెద్దగా వచ్చేందుకు ఆయన ఇష్టపడటం లేదు. ఇందుకు కారణాలు కూడా లేకపోలేదు. 2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఎంతగా తిరిగినా, ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలు తనను విశ్వసించలేదన్న భావనతో కేసీఆర్ ఉన్నారనిపిస్తుంది. అందుకే పార్లమెంటు ఎన్నికల్లో ఒక్కసీటును కూడా గెలుచుకోలేకపోయామని భావించిన కేసీఆర్ జనంలోకి రావడం తొందరపడినట్లే అవుతుందని ఫిక్స్ అయిపోతున్నట్లు కనిపిస్తుంది. అందుకే ఆయన ఫాం హౌస్ ను వదిలి బయటకు రావడం లేదు.ఏదైనా పని ఉంటే నేతలను మాత్రమే తన వద్దకు రప్పించుకుంటున్నారు కానీ ఆయన కనీసం హైదరాబాద్ కు కూడా రావడం లేదు. ఏదైనా మెడికల్ చెకప్ లకు మాత్రమే అప్పుడప్పుడు హైదరాబాద్ కు వచ్చి వెళుతున్నారు తప్పించి ఫాం హౌస్ లో ఉంటూ వ్యవసాయ పనుల్లోనే నిమగ్నమయ్యారు. అందులోనే ఆనందాన్ని వెతుక్కుంటున్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ వీలు చిక్కినప్పుడల్లా ఫాం హౌస్ కి వెళ్లి గడిపి వచ్చే వారు. అలాంటిది పార్టీ 2023 ఎన్నికలలో ఓటమి తర్వాత ఇక తెలంగాణలో సమస్యల గురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. గతంలో నల్లగొండ జిల్లాకు వచ్చి రైతుల సమస్యలపై గళం విప్పి వెళ్లడం మినహాయించి పెద్దగా ఆయన బయటకు వచ్చింది లేదుఇక అసెంబ్లీ సమావేశాలకు కూడా ఆయన రావడం మానుకున్నారు. హాజరు వేయించుకోవాలని గవర్నర్ ప్రసంగం రోజు తప్పించి మిగిలిన రోజులు మళ్లీ షరా మామూలే. అసెంబ్లీలోనూ కేటీఆర్, హరీశ్ రావులు మాత్రమే బీఆర్ఎస్ తరుపున మాట్లాడుతున్నారు. ప్రజాసమస్యలను లేవనెత్తుతున్నారు. కేసీఆర్ మాత్రం ప్రజలు తన విలువ తెలుసుకోవాలని భావిస్తున్నట్లుంది. తాను ఉన్నప్పుడు ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిందీ ప్రజలు గుర్తుకు తెచ్చుకుని మరీ వారి మనసుల్లో మార్పు రావాలని, మనం ఎంతగా విమర్శలు చేసినా అవి గాలికి పోతాయి తప్పించి ప్రజలు పట్టించుకోరని కేసీఆర్ గట్టిగా విశ్వసిస్తున్నారు. అందుకే సుదీర్ఘకాలం పార్టీ ఇన్నర్ మీటింగ్ లు తప్ప బయటకు మాత్రం కేసీఆర్ రావడం లేదంటున్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పులే తనకు మళ్లీ అధికారాన్ని తెచ్చిపెడతాయని కేసీఆర్ భావిస్తున్నారు. అంతే తప్ప మనం గొంతు చించుకుని, ఎండనకా, వాననకా జనంలో తిరిగినా ఫలితం ఉండదని ఆయన తన అనుభవ పూర్వకంగా తెలుసుకున్నారు. తాము ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేసినా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నమ్మి గత ఎన్నికల్లో ప్రజలు ఓటేశారని, తిరిగి అదే ప్రజలు తనను గెలిపించి తీరతారన్న నమ్మకంతో గులాబీ బాస్ ఉన్నారు. ఇప్పటి నుంచేవ్యయ ప్రయాసలకోర్చి జనంలోకి వెళ్లినా పెద్దగా ప్రయోజనం ఉండదని, కాంగ్రెస్ ను చేయాల్సిన తప్పులన్నీ చేయించేంత వరకూ వేచి ఉండటమే మంచిదని కేసీఆర్ నేతలతో అన్నట్లు తెలిసింది. మొత్తం మీద కేసీఆర్ ఇప్పట్లో జనంలోకి వచ్చే అవకాశం కనిపించడం లేదు. ఈ నెలలో జరిగే పార్టీ ఆవిర్భావ సభకు హాజరై తిరిగి ఫామ్ హౌస్ కే పరిమితం కానున్నారు.

## అసలు ఎన్ని ఎకరాలు..మిగిలిన సంగతేంటీ...

హైదరాబాద్, ఏప్రిల్ 12, కంచె గచ్చిబౌలి భూములు. కాదు కాదు హెచ్ సీయూ భూములు. ఆ 400 ఎకరాలపై ఎవరి వాదన వారిదే. ఇన్నాళ్లూ తమ ఆధీనంలోనే ఉన్నాయి కాబట్టి ఆ భూమి తమదే అనేది సెంట్రల్ యూనివర్సిటీ మాట. లీగల్‌గా ఆ ల్యాండ్ గవర్నమెంట్‌దేనని సర్కారు వాదన. ఇంతకీ ఆ భూమి ఎవరిది? హెచ్ సీయూకి అసలు ఎంత స్థలం ఉంది? మొదట్లో ఎంత ఉండేది? ఇప్పుడు ఎంత మిగిలింది? ఇన్నేళ్లలో ఎన్ని వేల ఎకరాలు చేతులు మారాయి? ఈ 400 ఎకరాల కోసమే ఎందుకింత గొడవ జరుగుతోంది? ఈ ప్రశ్నలన్నిటికీ లెక్కలు బయటకు వచ్చాయి. ఆ నిజాలు చాలా చేదుగా ఉన్నాయి. సుమారు 2వేల 700 ఎకరాలతో మొదలైన సెంట్రల్ యూనివర్సిటీ.. 50 ఏళ్లు గడిచే సరికి కేవలం 484 ఎకరాలకే పరిమితమైంది. అంటే సుమారు 2వేల ఎకరాల భూమి ఊఅజ నుంచి వేరు వేరు సంస్థలకు బదలాయించారంటే నమ్మాల్సిందే.1975లో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ఏర్పాటైన నాడు.. 2324.05 ఎకరాల భూమిని కేటాయించారు. చాలాకాలం తర్వాత 2004లో మరో 397.16 ఎకరాలు అదనంగా ఇచ్చారు. ఈ మధ్యలో అనేక మలుపులు, ట్విస్టులు కూడా ఉన్నాయి. మొత్తం ల్యాండ్‌లో 105 ఎకరాల్లో చెరువులు, కుంటలు ఉన్నాయి. మరో 400 ఎకరాల భూమి రాళ్లమయం. 255 ఎకరాలు పచ్చని చెట్లతో గ్రీన్ బఫర్ ఏరియాగా ఉంది. 200 ఎకరాల గుండా హైటెన్షన్ కరెంట్ వైర్లు వెళ్తున్నాయి. ఇక, రోడ్లు, నడకదారులకు ఇంకో 65 ఎకరాలు పోయింది. ఈ లెక్కన.. ఎలాంటి నిర్మాణాలు లేకుండా మిగిలిన భూమి విస్తీర్ణం.. 1025 ఎకరాలు.ఈ హెచ్ సీయూ భూముల నుంచి వివిధ సందర్భాల్లో.. వివిధ ప్రభుత్వాల హయాంలో.. వివిధ సంస్థలకు స్థలాలు ధారాదత్తం చేశారు. స్థానిక ఓఖీూ ఆఫీస్ కోసం 5 ఎకరాలు ఇచ్చారు. ట్రిబుల్ ఐటీ కోసం 62 ఎకరాలు కేటాయించారు. ూంంఖ నేషనల్ గేమ్స్ కోసం 108 ఎకరాలు కట్టబెట్టారు. ూంంఖ మిలటరీ గేమ్స్ కోసం మరో 13 ఎకరాలు, ూంంఖ హాకీ స్టేడియం కోసం ఇంకో 14 ఎకరాలు ఇచ్చేశారు. జవహార్ నవోదయ విద్యాలయం కోసం 30 ఎకరాల భూమిని, సీఆర్ రావ్ ఇన్‌స్టిట్యూషన్‌కు 5 ఎకరాలు, ఏపీట్రాన్స్‌కోకు 5 ఎకరాలు, ఏపీఎస్ఆర్టీసీకి సుమారు 10 ఎకరాలు, ఏపీఎన్జీవోస్ ఇళ్ల స్థలాల కోసం మరో 134 ఎకరాలు.. ఔఎంః సంస్థకు 100 ఎకరాలు.. ఇలా పలు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు హెచ్ సీయూ భూములను భారీగానే కట్టబెట్టారు. అదే కోవలో.. బిల్లీ రావుకు చెందిన ఐఎంజీ భారత్ అనే ప్రైవేట్ సంస్థకు సైతం 400 ఎకరాల స్థలం అప్పగించారు. ఈ భూమి పైనే ప్రస్తుతం గొడవ జరుగుతోంది. ఇలా 1975 నుంచి 2025 వరకు మొత్తంగా 1212.13 ఎకరాల యూనివర్సిటీ భూమిని వేరు వేరు యాజమాన్యాలకు బదిలీ చేశారు.ఇలా అచ్చంగా హెచ్ సీయూ కు కేటాయించిన మొత్తం భూమి 2721.21 ఎకరాలు. ఇందులో చెరువులు, రాళ్లు, వైర్లు, రోడ్ల కోసం మినహాయించిన భూమి 1025 ఎకరాలు. వివిధ సంస్థలకు కేటాయించిన ల్యాండ్ మరో 1212.13 ఎకరాలు. ఇదంతా తీసేస్తే.. ఈ రోజుకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దగ్గర ప్రస్తుతం మిగిలి ఉన్న భూమి.. కేవలం 484.04 ఎకరాలు మాత్రమే. ఇదీ లెక్క.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి

సంగారెడ్డి ఏప్రిల్ 12, సంగారెడ్డి జిల్లాలో విద్యుత్ షాక్ తో గిరిజన యువరైతు రామావత్ రమేష్ (35) మృతి చెందాడు.పుల్కల్ మండలం మిన్పూర్ తండాలో రెండు రోజుల క్రితం గాలి దుమారానికి విద్యుత్ వేర్లు తెగిపడ్డాయి.స్థానిక రైతులు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో లైన్ ఆఫ్ చేశామని త్వరలోనే పునరుద్ధరిస్తామని చెప్పి అధికారులు చేతులు దులుపుకున్నారు.అధికారులు లైన్ కట్ చేశామని చెప్పడంతో పొలం వద్దకు వెళ్ళిన రైతు రమావత్ రమేష్ తెగిపడ్డ తీగ కరెంట్ షాక్ తగిలి తన పొలంలోనే అక్కడిక్కడే మృతి చెందడం జరిగింది.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కుటుంబ సభ్యుల పిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.విద్యుత్ అధికారుల నిర్లక్యం వల్లే యువరైతు రామావత్ రమేష్ మృతి చెందాడని కుటుంబ సభ్యులు బందువులు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ ల వర్గపోరు పీసీసీకి నివేదిస్తా

## ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్

జగిత్యాలఏప్రిల్ 12, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గ పోరు పై ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ స్పందించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ 120 ఏళ్ల చరిత్ర కాంగ్రెస్ పార్టీది. కుటుంబ సభ్యులకే బేధాభిప్రాయాలు ఉంటాయి. మీడియా ఎదుట మాట్లాడుకునే అవకాశం ఇద్దరు నేతలు ఇవ్వద్దు. రేపు హైదరాబాద్ వెళ్లి పీసీసీ దృష్టికి తాజాగా జరిగిన పరిణామాలను తీసుకెళ్లి సమస్యను పరిష్కారం అయ్యేలా చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువ. పదేళ్ల రాచరిక పాలనను అంతముందించి ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారు. అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తల పోరాట ఫలితమే. ఇద్దరి మధ్య సమన్వయం కల్పించేందుకు పీసీసీ చీఫ్, సీఎం రేవంత్ కు నివేదిస్తా. మీడియా కసంయమనం పాటించాలి. గోరంతను కొండత చేయవద్దని కోరుతున్నానని అన్నారు. పదవుల కోసం ఫాం హౌజ్ లో కేటీఆర్, హరీష్ రావు తన్నుకున్నారు . వంద ఏళ్ల కాంగ్రెస్ పార్టీ లో స్వేచ్ఛ, స్వాతంత్రం ఎక్కువగా ఉంది. తాజా పరిణామాలను హై కమాండ్ కు నివేదిస్తానని అన్నారు.

## ఓఆర్ఆర్ పరిధిలో చెరువుల లెక్కలు తీస్తున్న హైడ్రా

హైదరాబాద్, ఏప్రిల్ 12, ఓఆర్ఆర్ పరిధిలో భూముల వివరాలు అందరికీ అందుబాటులోకి తీసుకురాడానికి హైడ్రా కసరత్తు ప్రారంభించింది. ఎక్కడ చెరువు ఉంది.. ఆ చెరువు విస్తీర్ణం ఎంత, కాలువలు, నాలాల పరిస్థితి ఏంటి..? అనే సమాచారంతో పాటు ప్రభుత్వ భూములు, పార్కులకు సంబంధించి సరైన హద్దులతో సమాచారాన్ని సేకరిస్తోంది.ఈ క్రమంలో ఎన్ ఆర్ ఎస్ సీ (నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్)తో హైడ్రా ఒప్పందం కుదుర్చుకుంది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ , ఎన్ ఆర్ ఎస్ సీ డైరెక్టర్ డా. ప్రకాష్ చౌహాన్ ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. చెరువుల ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్లకు సంబంధించి హద్దుల విషయంలో ఎలాంటి అపోహలకు ఆస్కారం లేకుండా సరైన సమాచారం అందించడమే హైడ్రా ముందున్న లక్ష్యమని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు.ప్రభుత్వ స్థలాలు, పార్కులు, రహదారులు ఇలా ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల సమాచారం ప్రజలకు అందుబాటులోకి తీసుకురాడానికి ఎన్ ఆర్ ఎస్ సీతో నేడు కుదుర్చుకున్న ఒప్పందం మైలురాయి లాంటిదన్నారు. 1970వ సంవత్సరంలో సర్వే ఆఫ్ ఇండియా సర్వే చేసిన టోపో షీట్లు, కెడెస్ట్రియల్ మ్యాప్స్, రెవెన్యూ రికార్డులు, చెరువులకు సంబంధించిన సమాచారంతో పాటు ఎన్ ఆర్ ఎస్ సీ శాటిలైట్ ఇమేజీలతో సమగ్ర సమాచారం అందుబాటులోకి తీసుకురావడమే హైడ్రా లక్ష్యమన్నారు.చెరువుల పునరుద్ధరణ, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ, పర్యావరణ హితమైన నగరాన్ని రూపొందించడానికి ఇంత పెద్ద ఎత్తున చర్యలు తీసుకున్న మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలబడుతుందని ఎన్ ఆర్ ఎస్ సీ డైరెక్టర్ డా. ప్రకాష్ చౌహాన్ అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకుంటే.. దేశంలోనే గొప్ప నగరంగా హైదరాబాద్ పేరుగాంచుతుందని అన్నారు. హైడ్రా చర్యలతో ఇది సాధ్యమౌతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విషయంలో హైడ్రాకు పూర్తి సహకారం అందిస్తామన్నారు.విపత్తుల నిర్వహణ, నీటి వనరుల రక్షణ కోసం జియో ఆధారిత జియోస్పేషియల్ డేటా మద్దతు, సాంకేతిక సహకారం హైడ్రాకు అందుతుంది. రిమోట్ సెన్సింగ్, జీఐఎస్ సాంకేతికతను వినియోగించి తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్(టీసీయూఆర్) కోసం భౌగోళిక డేటాబేస్‌లను సమగ్రపరిచే భౌగోళిక పోర్టల్ అభివృద్ధితో పాటు జియోస్పేషియల్ డేటాబేస్ సృష్టికి ఎస్ఆర్ఎస్సీ సాంకేతిక మద్దతును హైడ్రా బృందానికి అందిస్తుంది.భువాన్ పోర్టల్‌లో ఉన్న టీసీయూఆర్ పరిధిలో విపత్తు నిర్వహణ, నీటి వనరుల రక్షణకు సంబంధితంగా ఉండే అన్ని వారసత్వ సమాచారాన్ని ఈ ఒప్పందం ప్రకారం అందించడానికి సిద్ధంగా ఉంటుంది. కొత్త 'జియోస్పేషియల్ డేటా పాలసీ ? 2023' కు అనుగుణంగా 'భూనిధి' పోర్టల్‌లో ఉన్న అన్ని చారిత్రక భారతీయ రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహ డేటా టీసీయూఆర్ ప్రాంతాన్ని కవర్ చేసే మార్గదర్శకాలు అందుబాటులోకి వస్తాయి.హై-రిజల్యూషన్ ఉపగ్రహ డేటా, వైమానిక ఫోటోగ్రఫీ, డిజిటల్ ఎలివేషన్ మోడల్స్ మొదలైనవి ఎన్ఆర్ఎస్సీ ద్వారా హైడ్రాకు అందుతాయి. ఉపగ్రహం / వైమానిక వనరుల నుంచి సంబంధిత డేటాను తయారు చేయడం, వాటి ఏకీకరణ, ఆస్తి నిర్వహణ / పర్యవేక్షణ కు సంబంధించిన సమాచార సేకరణలో హైడ్రాకు ఎన్ఆర్ఎస్సీ నుంచి అందుతుంది.ఎన్ఆర్ఎస్సీకి చెందిన నేషనల్ డేటాబేస్ ఫర్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ (ఎన్డీఈఎం) వెబ్ పోర్టల్‌కు ఉచిత యాక్సెస్‌ను అందిస్తుంది. ఇది ఇంటిగ్రేటెడ్ ఏరో-స్పేస్ ఆధారిత విపత్తు డేటాను ఉన్న స్థితిలోనే విజువలైజేషన్ చేయడానికి వీలు కల్పిస్తుంది. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) వరకు ఉన్న ప్రాంతంతో పాటు జీహెచ్ఎంసీ చుట్టూ ఉన్న 27 మునిసిపాలిటీలు/కార్పొరేషన్ల పరిధిలో చెరువులు, ప్రభుత్వ భూములు, పార్కులకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించి, విశ్లేషించి సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడానికి ఎన్ఆర్ఎస్సీ - హైడ్రా సంయుక్తంగా కృషి చేయనున్నాయి.

## పోలవరం ముంపుపై అధ్యయనం

కరీంనగర్, ఏప్రిల్ 12, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదీ జలాలపై అక్రమంగా నిర్మించతలపెట్టిన గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టును వెంటనే అడ్డుకోవాలని తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈమేరకు శుక్రవారం గోదావరి నదీ యాజమాన్యం బోర్డు (జిఆర్ఎంబి), పోలవరం ప్రాజెక్టు అథారిటీలకు తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్( ఈఎన్‌సి) జి.అనిల్ కుమార్ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఏకపక్షంగా ఏపి ప్రభుత్వం గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రతిపాదించడం, ఇందుకు ప్రత్యేకంగా స్పెషల్ పర్పస్ వెహికిల్(ఎ స్పివి)గా జలహారతి కార్పొరేషన్‌ను ఏర్పాటుచేస్తూఈనెల 3వ తేదీన జరిగిన ఏపి మంత్రివర్గ సమావేశం లో నిర్ణయం తీసుకోవడం, ఈనెల 8వ తేదీన ఉత్తర్వులు(జి.వో.నెం.16) జారీ చేయడాన్ని తెలంగాణ తీవ్రంగా ఆక్షేపించింది. గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014కు విరుద్ధమని, దీనిపై తెలంగాణ ప్రభుత్వం వ్యక్తపరుస్తున్న అభ్యంతరాలను ఏమాత్రం పట్టించుకోకుండా ఏపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆలేఖలో పేర్కొన్నారు. గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.80,112 కోట్లు అంచనాలతో 200 టిఎంసి గోదావరి నీటిని మళ్లించుకోవాలని ఏపి ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని వివరించారు.పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రభావంపై సంయుక్త సర్వే చేయాలని, ముంపు, బ్యాక్ వాటర్స్ ప్రభావంపై అధ్యయనం చేయాలని తెలంగాణ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు అథారిటీని కోరింది. గత ఏడాది వరదల ప్రభావంతో ముంపునకు గురైన నేపథ్యం లో అధ్యయనం సమగ్రంగా జరగాలని తెలంగాణ ఈఎన్సీ అనిల్ కుమార్ కోరారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ హైదరాబాద్‌లోని సెంట్రల్ వాటర్ కమిటీ కార్యాలయంలో భేటీ అయింది. పోలవరం ప్రాజెక్టు అథారిటీ చైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రాజెక్టు అథారిటీ చైర్మన్ అతుల్ జైన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలంగాణ ఈఎన్సీ అనిల్, ఏపీకి చెందిన ఇద్దరు చీఫ్ ఇంజినీర్లు భేటీలో పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతి, అంచనా వ్యయం, నిధులు వంటి తదితర అంశాలపై సమావేశంలో చర్చించినట్లు సమాచారం. కొత్తగా సర్వే అవసరం లేదని, గతంలో ఉన్న వివరాలు సరిపోతాయని ఏపీ చీఫ్ ఇంజినీర్లు వాదించగా సంయుక్త సర్వే చేయాలని పోలవరం ప్రాజెక్టు అథారిటీ నిర్ణయించింది. తెలంగాణ ప్రాంతంలో ముంపును గుర్తించే అంశం, పోలవరం బ్యాక్ వాటర్స్ ప్రభావం ఉండే ప్రాంతాల్లతీస ఎకోవాల్సిన చర్యలపై ప్రధానంగా చర్చకు వచ్చినట్లు తెలిసింది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఉన్న అభ్యంతరాలను తెలంగాణ అధికారులు మరోమారు ఈ భేటీలో లేవనెత్తారు. పోలవరం పూర్తి నిల్వ సామర్థ్యం గురించి సమావేశంలో తెలంగాణ అధికారులు ప్రస్తావించారు. కిన్నెరసాని, ముర్రేడువాగు, ఇతర ప్రవాహాల చర్యల గురించి ప్రస్తావించారు. ఖమ్మం పట్టణం, భద్రాచలం పట్టణాలపై పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావం, రామాలయం వద్ద నీటిమట్టం, మణుగూరు భారజల ప్లాంట్ వద్ద వాటర్ లెవెల్స్ అంశంపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని రాష్ట్ర అధికారులు మరోసారి అథారిటీని కోరారు. పోలవరం ప్రాజెక్టులో పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేస్తే ఆ ప్రభావం తెలంగాణపై ఏ మేరకు ఉంటుందనే విషయాలపై స్పష్టత రావాలని అథారిటీని తెలంగాణ అధికారులు కోరారు

## వేగంగా హై స్పీడ్ ట్రైన్స్...

గాంధీనగర్, ఏప్రిల్ 12,గత కొన్నేళ్లుగా భారత రైల్వే వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వందే భారత్, హై స్పీడ్ రైల్, మెట్రో వంటి అత్యాధునిక రైళ్లు ఒక్కొక్కటిగా పట్టాలపైకి ఎక్కి ప్రయాణికులకు సౌకర్యవంతమైందే కాకుండా వేగవంతమైన ప్రయాణాన్ని అందిస్తున్నాయి. ఢిల్లీ నుండి వారణాసి దూరం 840 కి.మీ. ప్రస్తుతం ఈ మార్గంలో రైలులో ప్రయాణించడానికి దాదాపు 12 గంటలు పడుతుంది. ఢిల్లీ-వారణాసి హై స్పీడ్ రైలు కారిడార్ పనులు 2029 నాటికి పూర్తవుతాయి. దీని మొత్తం వ్యయం రూ.43 వేల కోట్లుగా అంచనా వేస్తున్నారు. అయితే వారణాసి నగరం వరకు ఈ మార్గంలో పనులు పూర్తయిన తర్వాత, ఈ మార్గంలో ప్రతిరోజూ 18 రైళ్లు నడుస్తాయని తెలుస్తోంది. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల మధ్య ప్రతి 47 నిమిషాలకు ఒక బుల్లెట్ రైలు నడుస్తుంది. ఢిల్లీ నుండి వారణాసితో సహా ఉత్తరప్రదేశ్‌లోని అనేక నగరాలకు చేరుకోవడం సులభం అవుతుంది.అంతేకాకుండా దేశవ్యాప్తంగా ప్రధాన రైల్వే స్టేషన్లను ఎయిర్‌పోర్టుల తరహాలో అభివృద్ధి చేస్తోంది కేంద్ర ప్రభుత్వం. ఈ నేపథ్యంలోనే దేశంలో బుల్లెట్ రైళ్లు పరుగులు తీయనున్నాయి. ముందుగా ముంబై-అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ రైల్వే కారిడార్ శరవేగంగా రూపుదిద్దుకుంటోంది. ఈ క్రమంలోనే భారతదేశ తొలి హైస్పీడ్ రైలు తయారీకి రంగం సిద్ధం అయింది.ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్లమెంటరీ నియోజకవర్గం వారణాసి నుండి రాజధాని న్యూఢిల్లీకి బుల్లెట్ రైలును నడపడానికి భారత ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఢిల్లీ నుండి దాదాపు 840 కి.మీ దూరంలో ఉన్న వారణాసికి ప్రయాణం అంత సులభం కాదు. రైలు అయినా, బస్సు ప్రయాణం అయినా, రోడ్డు ప్రయాణం అయినా, వారణాసి చేరుకోవడం అలసిపోయేలా చేస్తోంది. విమాన ఛార్జీలు ఖరీదైనవి కాబట్టి, అందరూ దీనిని ఉపయోగించుకోలేరు. ఇప్పుడు బుల్లెట్ రైలులో కేవలం మూడున్నర గంటల్లోనే ప్రయాణాన్ని పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.బుల్లెట్ రైలు ఉత్తరప్రదేశ్‌కు ఒక వరం లాంటిది. మీడియా కథనాల ప్రకారం, ఢిల్లీ నుండి వారణాసి వరకు బుల్లెట్ రైలు త్వరలో పరుగలు పెట్టనున్నట్లు తెలుస్తోంది. అయితే ఢిల్లీ-వారణాసి మధ్య ప్రయాణాన్ని కేవలం మూడున్నర గంటల్లో పూర్తి చేయవచ్చు. రెండు నగరాల మధ్య 12 స్టేషన్లు ఉంటాయి. ఈ రైలు ఢిల్లీలోని హజ్రత్ నిజాముద్దీన్ స్టేషన్ నుండి ప్రారంభమై నోయిడా సెక్టార్ 146, జెవార్ విమానాశ్రయం, మధుర, ఆగ్రా, ఎటావా, కన్నౌజ్, లక్నో, రాయ్ బరేలి, ప్రతాప్‌గఢ్, ప్రయాగ్‌రాజ్, భడోహి మీదుగా వారణాసిలోని మండుదిహ్ స్టేషన్‌కు వెళ్తుంది.బుల్లెట్ రైలు కోసం ఢిల్లీలోని సరాయ్ కాలే ఖాన్‌లో కొత్త భూగర్భ స్టేషన్‌ను నిర్మిస్తున్నారు. దీని కోసం 15 కి.మీ సొరంగం సిద్ధం చేస్తున్నారు. అదే సమయంలో, యూపీ రాజధాని లక్నోలోని బుల్లెట్ రైలు స్టేషన్ అవధ్ క్రాసింగ్ సమీపంలో ఉంటుంది. ఈ స్టేషన్ అమౌసి విమానాశ్రయం, చార్‌బాగ్ రైల్వే స్టేషన్ మధ్య నిర్మించనున్నారు.

## రాజ్ గోపాల్ పేట లో హరీష్ రావు పర్యటన

సిద్దిపేట,సిద్దిపేట నియోజకవర్గం నంగునూర్ మండలం రాజ్ గోపాల్ పేట్ గ్రామం లో ఇటీవల కురిసిన అకాల, వడ గండ్ల వర్షాలకు నష్ట పోయిన పంట పొలాలను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పరిశీలించారు.హరీష్ రావు మాట్లాడుతూ వడగండ్ల వానతో రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు. నంగునూరు మండల్ రాజగోపాల్ పేట్ గ్రామంలో వడగండ్ల వాన వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించడం జరిగింది.9,000 కోట్ల రూపాయలు రైతుబంధు ఇవ్వాల్సి ఉంటే నాలుగు వేల కోట్లు మాత్రమే ఇచ్చాం అంటున్నారు. ఇంకా 5000 కోట్లు రైతుబంధు కోతపెట్టారు.వానకాలం 9000 కోట్లు ఈ యాసంగి 5వేల కోట్లు మొత్తం 14 వేల కోట్లు ప్రభుత్వం రైతులకు ఎగబెట్టింది. 14 వేల కోట్లు రైతుబంధు ఎగ్గొట్టి వాటిని రుణమాఫీలో ఇచ్చినట్టు చూపిస్తున్నారు. కరోనా కష్టకాలంలో కూడా రైతులకు రైతుబంధు ఆపలేదు కేసీఆర్. పంట బీమాకు సంబంధించి బడ్జెట్లో డబ్బులు పెట్టి ఒక్క రైతుకు కూడా ఇవ్వలేదు. వంట నష్టపరిహారం ఎకరానికి 6,000 ఉంటే కేసీఆర్ గారు పదివేలకు పెంచారు. పోయిన ఎండాకాలం సిద్దిపేట జిల్లాలో 1,350 ఎకరాల్లో వడగళ్ల వానకు పంట నష్టం జరిగింది. ఈ 1350 ఎకరాలకు పంట నష్టం ఇప్పటివరకు ప్రభుత్వం చెల్లించలేదు. తక్షణమే పంట నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అందించాలని వారి తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఆరుగాలం కష్టం చేసిన రైతులకు నోటికాడి బుక్క కొట్టినట్టు అయింది. నంగునూరు మండలంలో 11 గ్రామాల్లో దాదాపు 5,300 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు గుర్తించాము. ఒక సిద్దిపేట జిల్లాలోనే 10000 వేల ఎకరాలు పంట నష్టం జరిగిందనిఅంచనా. 2500 ఎకరాల హార్టికల్చర్ పంటలు కూడా నష్టపోయాయి. ఇన్పుట్ సబ్సిడీతోపాటు యాసంగి రైతుబంధు కూడా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. రైతు బీమా విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. చాలామంది చనిపోయిన రైతులకు రైతు బీమా అందడం లేదు.వెంటనే చనిపోయిన రైతు కుటుంబాలకు రైతు బీమా డబ్బులను విడుదల చేయాలి.కేసీఆర్ ఉండంగా అనేక విత్తనాలు సబ్సిడీ కింద ఇచ్చేవారు. కందులు, పెసర్లు, వరి లాంటి విత్తనాలను సబ్సిడీ కింద ప్రభుత్వం అందించేది. ప్రభుత్వం సబ్సిడీ కింద విత్తనాలను అందుబాటులో పెట్టి రైతులకు సకాలంలో అందించాలని కోరుతున్నాం. ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు.కౌలు రైతుల గురించి ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. కౌలు రైతుకు రైతుబంధు ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదు.ఇటు రైతు బంధు రాక ఇన్పుట్ సబ్సిడీ రాక కౌలు రైతులు ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే వడగండ్ల వానకు పంట నష్టపోయిన కౌలు రైతులకు కూడా ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## చౌటుప్పల్ లో ప్రమాదకరంగా రహదారులు

### నాసిరకం డ్రైనేజీ నిర్మాణ పనులపై స్థానికుల కన్నెర్ర..

### వారంలో మూడు చోట్ల డ్రైనేజి లో కుంగిపోయిన వాహనాలు.

యాదాద్రి ఏప్రిల్ 12,చౌటుప్పల్లో నిర్మిస్తున్న సర్వీస్ రోడ్లపై డ్రైనేజీ స్లాబ్ల నిర్మాణం ప్రారంభమైనప్పటి నుండి నాణ్యతా లోపం స్పష్టంగా కనిపిస్తోంది. సిమెంట్, కంకర మరియు ఇతర నిర్మాణ సామగ్రిని సరైన నిష్పత్తిలో ఉపయోగించకపోవడం వల్ల ఈ స్లాబ్లు తక్కువ బరువును కూడా తట్టుకోలేకపోతున్నాయి.దీని కారణంగా ఇటీవల సిమెంట్ లోడ్తో వెళ్తున్న లారీతో పాటు, పలు నీటి ట్యాంకర్లు కూడా ఈ స్లాబ్లపై కుంగిపోయాయి. ఈ ఘటనలు రహదారి భద్రతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. నాణ్యత లేని పనులు చేసిన కాంట్రాక్టర్ తో అధికారులు అంటకాగారని స్థానికంగా తీవ్ర విమర్శలు వస్తున్నాయి.చౌటుప్పల్ పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు మరియు ఆసుపత్రికి చేరుకోవడానికి ఈ సర్వీస్ రోడ్డు ప్రధానమైన మార్గం. అంతేకాకుండా, తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కొంటున్న పట్టణ ప్రజల కోసం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. అయితే, బలహీనంగా నిర్మించిన డ్రైనేజీ స్లాబ్లు తరచూ కుంగిపోవడంతో నీటి సరఫరాకు కూడా అంతరాయం కలుగుతోంది.

# బెజవాడ మెట్రో ముందడుగు

విజయవాడ, ఏప్రిల్ 12,విజయవాడ వాసులకు ఎప్పటి నుంచో కలగా ఉంటున్న మెట్రో ప్రాజెక్టులో కీలక ముందడుగు పడుతోంది. భూసేకరణ చేపట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. దీనికి సంబంధించిన కసరత్తు మొదలు పెట్టారు. గన్నవరం, పెనమలూరు అధికారులు పర్యటించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణాలు ఊపందుకుంటున్నాయి. ఆ నగరం పూర్తి అయితే దాని ప్రభావం విజయవాడపై పడనుంది. ఇక్కడ ట్రాఫిక్ రద్దీ పెరిగిపోనుంది. అందుకే ముందు జాగ్రత్తగా అక్కడ మెట్రో ప్రతిపాదన తీసుకొచ్చింది ప్రభుత్వం. ఇప్పటికే దీనికి కేంద్రం కూడా ఓకే చెప్పింది. ఇందులో భాగంగా మరో అడుగు ముందుకేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు మెట్రో నడిచే ప్రాంతాల్లో భూసేకరణకు చర్యలు చేపడుతున్నారు. గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాల పరిధిలో అధికారు పర్యటించారు. గన్నవరం, కేసరపల్లిలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, రెవెన్యూ అధికారులతో కలిసి విజయవాడ మెట్రో చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ జీపీ.రంగారావు విజిట్ చేశారు. బస్టాండ్, హెచ్‌సీఎల్, కేసరపల్లి కూడలిలో 12:42 మీటర్ల నిష్పత్తితో మెట్రోను నిర్మించనున్నారు. దీనికి అవసరమైన భూసేకరణపై అధికారులు దృష్టి పెట్టారు. విజయవాడ మెట్రో ప్రాజెక్టును మొదటి దశలో రెండు కారిడార్‌లతో పూర్తి చేయానున్నారు. మొదటి కారిడార్‌ను 26 కిలోమీటర్లు పూర్తి చేస్తారు. ఇది పీఎన్‌బీఎస్(పండింట్ నెహ్రూ బస్‌స్టేషన్) నుంచి గన్నవరం వరకు ఉండబోతోంది. రెండోది పీఎన్‌బీఎస్ నుంచి పెనమలూరు వరకు ఉంటుంది. దీని పొడవు 12.4 కిలోమీటర్లు. మొత్తం 38.4 కిలోమీటర్ల మెట్రోప్రాజెక్టును 34 స్టేషన్లతో ఏర్పాటు చేయనున్నారు. రెండో దశలో 27.75 కిలోమీటర్లు విస్తరించనున్నారు. మొత్తంంగా రెండు దశలు కలుపుకుంటే 66.15 నిడివితో విజయవాడ మెట్రోను పూర్తి చేయనున్నారు. మొదటి దశలో 11వేల 9 కోట్లు ఖర్చు చేసేందుకు అంచనాలు సిద్ధమయ్యాయి. ఈ దశలో భూసేకరణ 1152 కోట్లు కేటాయించారు. ఈ ప్రాజెక్టు కోసం 91 ఎకరాలు సేకరించాలనే ప్రతిపాదనను జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి పంపించారు. దీన్ని వేగవంతం చేసేందుకు అధికారులు ఇప్పుడు క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్నారు. కృష్ణా జిల్లాలో 70.95 ఎకరాలు, ఎన్టీఆర్ జిల్లాలో 11.71 ఎకరాలు సేకరించనున్నారు. ఈ భూముల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన భూమలు కూడా ఉన్నాయి. రైల్వే శాఖకు చెందిన భూమి ఎకరాకుపైగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన భూమి దాదాపు ఐదు ఎకరాల వరకు ఉంది. మిగతా 75 ఎకరాలకుపైగా భూమిని ప్రైవేటు వ్యక్తుల నుంచి సేకరించాల్సి ఉంది. ఈ మెట్రో ప్రాజెక్టు పూర్తి అయితే విజయవాడ రూపురేఖలు మారిపోతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అందుకే దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని కేంద్రంతో చర్చించి డీపీఆర్‌ను ఒప్పించుకుంది. ఇప్పుడు భూసేకరణకు సంబంధించిన అడ్డంకులను అధిగమించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ మెట్రో ప్రాజెక్టును చాలా భిన్నంగా నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. హైవే గుండా నిర్మిస్తున్నందున వాహనాలకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోనున్నారు. అందుకే దీన్ని డబుల్ లేయర్ మెట్రో నిర్మించనున్నారు. ఫ్లైఓవర్ మీదుగా మెట్రో ట్రాక్ వేస్తారు. రామవరప్పాడు వద్ద ఒక ఫ్లైఓవర్ ఉంటుంది. దానిపై మరో ఫ్లై ఓవర్ ఉంటుంది. దానిపై మెట్రో లైన్ వస్తుంది. భిన్నంగా ఉండే ఈ మెట్రోతోపాటు విశాఖలో నిర్మించనున్న మెట్రో కోసం కేంద్రం నుంచి భారీగా నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం కోరింది. ఈ రెండు నగరాల్లో మెట్రో ప్రాజెక్టుల కోసం 42,362 కోట్లు ఇవ్వాలని రిక్వస్ట్ పెట్టుకుంది.

# మార్పు పదాన్నే నమ్ముకున్న జగన్



కడప, ఏప్రిల్ 12, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఒంటరి పోరు చేస్తున్నారు. అయితే ఇది ఎంతవరకూ విజయాన్ని అందిస్తుందన్నది పక్కన పెడితే జగన్ ఆత్మవిశ్వాసానికి మాత్రం మంచి మార్కులు వేయాల్సిందే. కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చిన నాటి నుంచి జగన్ తీసుకున్న రాజకీయ నిర్ణయాలే ఆయనను ప్రజల్లో హీరోగా నిలిచేలా చేశాయన్న దానిలో నిజముంది. సోనియా గాంధీ అంతటి నేతనే ఎదిరించి బయటకు వచ్చి సొంత పార్టీ పెట్టడం అంటే ఆషామాషీ కాదు. అంతేకాదు పదహారు నెలలు జైలులో ఉండటానికి కూడా ఆయన సిద్ధపడ్డాడు. జగన్ కు సుఖాలు ఎంత తెలుసో? కష్టాలు అదేస్థాయిలో అనుభవించిన నేతగా ప్రజల్లో పేరుపొందారు. కష్టాలను కూడా చిరునవ్వుతో స్వీకరించడం జగన్ స్పెషాలిటీ.ఇప్పుడు వచ్చే ఎన్నికల్లో తిరిగి తామే మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ పదే పదే చెబుతూ క్యాడర్ లో ఆత్మవిశ్వాసాన్ని, ధైర్యాన్ని నింపే ప్రయత్నం చేస్తున్నారు. జగన్ ప్రదర్శించే ధైర్య సాహసాలే ఆయనకు ఎక్కువ మంది అభిమానులను తెచ్చిపెట్టాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక సినిమా హీరో కు ఉన్నంత క్రేజ్ జగన్ కు ఉండటం, జగన్ బయటకు వస్తే వేల సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలి రావడం అసాధారణమైన విషయమే. అధికారంలో ఉన్నప్పుడంటే జనసమీకరణ చేశారని అనుకోవచ్చు. ఓటమి తర్వాత రాష్ట్రంలో ఎక్కడ పర్యటించినా జగన్ ను ఊపిరి తీసుకోనివ్వకుండా కార్యకర్తలు చుట్టుముడుతున్నారంటే జగన్ బలం ఏంటో వేరే చెప్పాల్సిన పనిలేదుఅందుకే ప్రత్యర్థులు ఎవరూ జగన్ ను ఎప్పుడూ తక్కువ అంచనా వేయరు. వేయలేరు కూడా. ఆంధ్రప్రదేశ్ లో విచిత్రమైన రాజకీయ పరిస్థితులున్నాయి. అయితే టీడీపీ లేదంటే వైసీపీ అధికారంలోకి రావాల్సిందే. ఈ రెండు పార్టీలకు మరో ప్రత్యామ్నాయం లేదు. ఓటు బ్యాంకు విషయంలోనూ వైసీపీకి బలం మామూలుగా లేదు. క్షేత్రస్థాయిలో బలమైన పార్టీగా ఎదిగిన వైసీపీకి గత ఎన్నికల్లోనూ దారుణంగా ఓటమి చవి చూసినా నలభై శాతం ఓట్లు వచ్చాయంటే సామాన్య విషయమేమీ కాదన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా. సీట్ల నెంబర్లలో తేడా ఉండవచ్చేమో కానీ, మూడు పార్టీలు కలిస్తే వచ్చిన ఓట్లలో జగన్ పార్టీకి నలభై శాతం ఓట్లు వచ్చాయంటే ఎక్కువ మంది జనం జగన్ అభిమానిస్తున్నట్లే లెక్కేసుకుని మరీ ప్రస్తుత పాలకులు వచ్చే ఎన్నికలకు సిద్ధం కావాల్సి ఉంటుంది.సహజంగా ఎన్ని మంచి పనులుచేసినా, జనం మార్పు కోరుకుంటారు. జగన్ కూడా బహుశా అదే అంచనాలో ఉన్నట్లుంది. అందుకే చాలా కాన్ఫిడెంట్ గా వచ్చే ఎన్నికల్లో విజయం తమదేనని చెబుతున్నారు. అదే సమయంలో ఇకపై తాను జనంలోనే ఉంటానని కూడా హామీ ఇస్తున్నారు. జగన్ నిజంగా జనంలోకి వస్తే పార్టీకి మరింత హైప్ రావడం ఖాయమన్న అంచనాలు వినపడుతున్నాయి. మరోవైపు వైసీపీ నేతలు వరస అరెస్ట్ లు కూడా పార్టీకి కొద్దో గొప్పో సానుభూతిని తెచ్చిపెడతాయి తప్పించి, నష్టం మాత్రం చేకూర్చవన్న నమ్మకంతో ఫ్యాన్ పార్టీ నేతలున్నారు. మొత్తం మీద ఏతా వాతా జగన్ మాత్రం తదుపరి ముఖ్యమంత్రిని తానేనని ఫిక్స్ అయినట్లే కనపడుతుంది. మరి ప్రజల తీర్పు రావడానికి మరోనాలుగేళ్ల సమయం ఉంది. ఈలోగా ఎన్ని మార్పులు జరుగుతాయన్నది వేచి చూడాలి.

# వంగవీటి రాధాకు పెద్ద పదవి

విజయవాడ, ఏప్రిల్ 12, ఏపీ సీఎం చంద్రబాబు కాపులకు పెద్ద పీట వేస్తున్నారా? అంటే అవుననే సమాధానం వస్తోంది. ఇటీవలే సోమువీర్రాజు, కొణిదెల నాగబాబుకు ఎమ్మెల్సీ పదవులు ఇచ్చింది కూటమి ప్రభుత్వం. తాజాగా కాపు సామాజికవర్గానికి చెందిన మరో కీలక నేత వంగవీటి రాధాకు చంద్రబాబు అపాయింట్ మెంట్ ఇచ్చారు. దాదాపు 20 నిమిషాల పాటు రాధాతో చంద్రబాబు మాట్లాడారు. అంతేకాదు త్వరలో వంగవీటి రాధాకు చంద్రబాబు కీలక పదవి ఇవ్వనున్నారని సమాచారం. ఆ మేరకు రాధాతో చంద్రబాబు చెప్పినట్లు తెలుస్తోంది.వంగవీటి రాధా 2019 ఎన్నికలకు ముందు వైఎస్సార్‌సీపీకి గుడ్ బై చెప్పి టీడీపీలో చేరిన సంగతి తెలిసిందే. అయితే ఆయన ఆ ఎన్నికల్లో పోటీచేయలేదు.. కేవలం టీడీపీ అభ్యర్థుల తరఫున ప్రచారం మాత్రమే చేశారు. కానీ 2019 ఎన్నికల్లో టీడీపీ ఓడిపోయింద.. అయితే రాధా పార్టీ కార్యక్రమాలకు కొంతకాలం దూరంగా ఉన్నారు. అయితే ఆ తర్వాత మళ్లీ యాక్టివ్ అయ్యారు.. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ను ప్రత్యేకంగా కలవడంతో ఆయన జనసేన పార్టీలోకి వెళతారనే టాక్ వినిపించింది. కానీ ఆయన మాత్రం టీడీపీలోనే కొనసాగారు.. అయితే 2024 ఎన్నికలకు ముందు ఆయన వైఎస్సార్‌సీపీలోకి తిరిగి వెళతారంటూ కొందరు ప్రచారం చేశారు. ఆయన మాత్రం పార్టీ మారలేదు.వంగవీటి రాధా 2024 ఎన్నికల్లో పోటీ చేస్తారనే ప్రచారం జరిగినా.. ఆయన మాత్రం కేవలం కూటమి పార్టీల తరఫున ప్రచారానికి పరిమితం అయ్యారు.

# గంటా ఫ్రస్టేషన్ కు ఫుల్ స్టాప్ ఎప్పుడూ...



విశాఖపట్టణం, ఏప్రిల్ 12, గంటాశ్రీనివాసరావు సీనియర్ రాజకీయ నాయకుడు. ఆయన పార్టీలు మారినా అధికారంలో ఉన్న పార్టీలో చేరి మంత్రి అయ్యారు. ఆయనకు ఉన్న అంగబలం, అర్థబలం మంత్రిపదవిని తెచ్చిపెట్టాయి. తొలుత తెలుగుదేశం పార్టీలో చేరి 2004లో చోడవరం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. తర్వాత ప్రజారాజ్యం పార్టీలో చేరి అనకాపల్లి నుంచిపోటీ చేసి గెలుపొందారు. తర్వాత ప్రజారాజ్యం కాంగ్రెస్ లో విలీనం అయిన తర్వాత కాంగ్రెస్ హయాంలో మంత్రి పదవిని చేపట్టారు. 1999లో అనకాపల్లి లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 2019 లో టీడీపీ నుంచి విశాఖ ఉత్తరం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రకాశం జిల్లాకు చెందిన గంటా శ్రీనివాసరావు విశాఖకు వచ్చి స్థరపడి పారిశ్రామికవేత్తగా ఎదిగారు. తర్వాత రాజకీయ నాయకుడిగా మారారు.ప్రతి సారీ నియోజకవర్గాలు మారటం ఆయనకు హాబీ. ఒకసారి పోటీ చేసిన నియోజకవర్గంలో మరోసారి పోటీ చేయరు. అలా తన రాజకీయాలను నెట్టుకొస్తున్న గంటా శ్రీనివాసరావుకు ఈసారి మాత్రం చంద్రబాబు కేబినెట్ లో చోటు దక్కలేదు. తనకంటే పార్టీలో జూనియర్ అయిన వంగలపూడి అనితకు హోంమంత్రిగా నియమించడం, అదే జిల్లాకు చెందిన అయ్యన్నపాత్రుడికి స్పీకర్ పదవి రావడంతో గంటా శ్రీనివాసరావుకు మంత్రి పదవి దక్కలేదు. అదే సమయంలో గంటా శ్రీనివాసరావు వియ్యంకుడు నారాయణకు మంత్రి పదవి దక్కడంతో పాటు జనసేన నుంచి కాపులు, టీడీపీ నుంచి కాపులు ఎక్కువగా ఉండటంతో సామాజికవర్గం కూడా గంటా శ్రీనివాసరావును దెబ్బతీసిందనే చెప్పాలిఅయితే గంటా శ్రీనివాసరావుపై అధినాయకత్వానికి గతంలో ఉన్న సదభిప్రాయం మాత్రం లేదనే చెప్పాలి. ఎందుకంటే 2019 ఎన్నికల్లో టీడీపీ నుంచి గెలిచిన గంటా శ్రీనివాసరావు అసెంబ్లీలో పెద్దగా యాక్టివ్ గా లేకపోవడంతో పాటు కనీసం ఆయన కూర్చున్న చోటు నుంచి లేచి అప్పటి అధికారపక్షాన్ని ఎదిరించలేదన్న విమర్శలున్నాయి. అదే సమయంలో చంద్రబాబుపైనా, ఆయన కుటుంబసభ్యులపైన అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా గంటా శ్రీనివాసరావు వట్టీవట్టనట్లు వ్యవహరించారన్నది ప్రధాన ఆరోపణ. అందుకే ఈసారి మంత్రివర్గంలో దూరం పెట్టారన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. ఇక ఐదేళ్ల పాటు గంటా శ్రీనివాసరావు సాధారణ ఎమ్మెల్యేగానే చూడాల్సి ఉంటుందిఅందుకే ఆయనలో ఫ్రస్టేషన్ ఎక్కువగా కనిపిస్తుంది. తరచూ ఉద్యోగులపై దూషణలకు దిగడంతో పాటు తరచూ సహనం కోల్పోతున్నారు. అధికారంలోకి వచ్చినా తనకు మంత్రి పదవి రాలేదన్న అక్కసు ఆయనలో అడుగడుగునా కనిపిస్తుంది. ఇక ఐదేళ్ల పాటు కాపు సామాజికవర్గం కోటాలో గంటా శ్రీనివాసరావుకు మాత్రం మంత్రి పదవి దక్కే ఛాన్స్ లేదు. నారాయణ చంద్రబాబు మంత్రి వర్గంలో పూర్తికాలం మంత్రిగా కొనసాగుతారు. అలాగే జనసేన నుంచి ఇద్దరు ముగ్గురు కాపు సామాజికవర్గానికి చెందిన మంత్రులుంటారు. ఈ నేపథ్యంలో గంటా శ్రీనివాసరావుకు కనుచూపు మేరలో మంత్రి పదవి దొరకడం అసాధ్యమని తెలిసి కొంత ఫ్రస్టేషన్ కు గురవుతున్నట్లు కనిపిస్తుంది.

# శారదా పీఠానికి దారేది...

విశాఖపట్టణం, ఏప్రిల్ 12, విశాఖ శారదాపీఠానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఇప్పటికే 15 ఎకరాల భూముల అనుమతులు రద్దు చేసిన సర్కార్?తాజాగా ఆక్రమించిన 5వందల కోట్ల విలువైన భూములపై ఫోకస్ చేసింది. ఆ భూములను వెంటనే ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేసింది. వారం రోజుల్లో ఖాళీ చేయకపోతే?తామే కూల్చివేస్తామంటూ నోటీసుల్లో ప్రస్తావించింది.భక్తి ముసుగులో ప్రభుత్వ భూములను ఆక్రమించింది విశాఖ శారదాపీఠం. వందల కోట్లు విలువ చేసే భూములను?ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టింది. ఒకటి కాదు రెండు కాదు?ఏకంగా వందల కోట్లు విలువైన భూములను తమ ఆధీనంలోకి తీసుకుంది. వైసీపీ హయాంలో ఇష్టారాజ్యంగా వ్యవహరించింది విశాఖ శారదాపీఠం. గత ప్రభుత్వం అండతో విచ్చలవిడిగా భూములను ఆక్రమించింది. వందల కోట్ల భూములను కబ్జా చేసేసింది. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత?శారదాపీఠం భూములపై ఫోకస్ చేసింది. తాజాగా ఆక్రమించిన భూములను వెంటనే ఖాళీ చేయాలని పీఠం మేనేజర్‌కు నోటీసులు ఇచ్చింది. అంతేకాదు వారం రోజుల్లో సమాధానం ఇవ్వకపోతే?తామే ఆక్రమణలను కూల్చివేస్తామని హెచ్చరికలు జారీ చేసింది. సర్వే నంబర్ 90లో ఉన్న రహదారి భూమిని ఆక్రమించుకున్నారని?ఇది ప్రభుత్వ భూమి. ఇందులో నిర్మాణాలు చేశారని నోటీసుల్లో స్పష్టం చేసింది. భూమిని ఎందుకు స్వాధీనం చేసుకోకూడదో, అక్రమ నిర్మాణాలను ఎందుకు జప్తుచేయకూడదో వారంరోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది.విశాఖ జిల్లా పెందుర్తి మండలం చినముషిడివాడలో శారదా పీఠం ఉంది. ఈ పీఠం చుట్టూ?జీవీఎంసీ, రెవెన్యూ శాఖకు చెందిన విలువైన భూములు ఉన్నాయి. ఇటు రెవెన్యూ, అటు మున్సిపల్ భూములను పీఠం ఆక్రమించుకుని నిర్మాణాలు చేసినట్లు అధికారులు గుర్తించారు. వీటి విలువ 5వందల కోట్లపైనే. ఈ భూముల సర్వేకు రెవెన్యూ అధికారులు ప్రయత్నించడంతో శారదాపీఠం అడ్డుకుంది. భూములపై దృష్టి పెట్టిన కూటమి సర్కార్?కలెక్టర్, జేసీలను అమరావతికి పిలిపించి భూములకు సంబంధించిన పూర్తి వివరాలు తీసుకుంది. ఆ తర్వాత ఆక్రమణలపై శారదాపీఠానికి నోటీసులివ్వాలని ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్ భూ ఆక్రమణ చట్టం–1905లోని సెక్షన్ 7 కింద?పెందుర్తి తహసీల్దార్ శారదాపీఠానికి నోటీసులు ఇచ్చారు. వీఎంఆర్‌డీఏ ఆమోదించిన మున్సిపల్ స్థలం కూడా పీఠం ఆక్రమణలో ఉంది. దాన్ని స్వాధీనం చేసుకునేందుకు వీఎంఆర్‌డీఏ కమిషనర్ హోదాలో కలెక్టర్ మరో నోటీసు ఇవ్వనున్నారు.శారదా పీఠం విశాఖ నగరంలోని పెందుర్తి మండల పరిధిలోని చినముషిడివాడలో ఉంది. ఇక్కడ సర్వే నెంబరు 87/1లో ఈనాం పుంజ 4.85 ఎకరాలుంది. ఇందులో 35 సెంట్లు భూమి ఆక్రమణకు గురైంది. ఇది వీఎంఆర్డీఏ ఆమోదించిన లే–అవుట్‌లో (ఎల్‌పీ నెంబరు 11/86) రోడ్డుగా ఉంది. క్షేత్రస్థాయిలో శారదా పీఠం కార్యాలయ భవనం, గెస్ట్‌హౌస్, స్వామీజీ పీఠం, తారు రోడ్డుతో ప్రవేశ గేటు అందులో ఉన్నాయి. సర్వే నెంబరు 90లో పోరంబోకు భూమి 72 సెంట్లు ఉంది. ఇందులో 22 సెంట్లు రెవెన్యూ రికార్డుల్లో రస్తాగా నమోదైంది. ఈ 22 సెంట్లలో ప్రస్తుతం పీఠం దేవాలయం, తారు రోడ్డు, సగం వరకు కమ్యూనిటీహాల్ భవనం ఉన్నాయి. 91/1 సర్వే నెంబరులో సర్కార్ పుంజ 2.96 ఎకరాలు, 91/3 సర్వే నెంబరులో 1.30 ఎకరాలుంది. ఈ రెండింటి పరిధిలో 16 సెంట్లు వీఎంఆర్డీఏ లేఅవుట్ లో ఖాళీ స్థలంగా ఉంది. ఇందులో ప్రస్తుతం విద్యార్థులకు, టీచర్లకు వసతి గృహంతోకూడిన వేదపాఠశాల ఉన్నాయి. సర్వే నెంబరు 91/9లో 81 సెంట్లు సర్కార్ పుంజ ఉండగా, అందులో 41 సెంట్లలో 3 దేవాలయాలు, సగం కమ్యునిటీ హాల్ నిర్మించి పీఠం ఆధీనంలో ఉన్నాయి.విశాఖలో 300 కోట్లు విలువజేసే భూమిని రూ.15 లక్షలకు శారదాపీఠానికి గత ప్రభుత్వం అప్పగించింది. మార్కెట్ విలువ వసూలు చేయాల్సి ఉన్నా?

# పాపం...గోరంట్ల

## మీడియా ముందు ముసుగేసి

అనంతపురం, ఏప్రిల్ 12, పోలీసుల అదుపులో ఉన్న నిందితుడిపై దాడికి పాల్పడుతూ, పోలీసులపై జులుం ప్రదర్శించి వారి విధులకు ఆటంకం కలిగించిన గోరంట్ల.మాధవ్ తో పాటు ఆయన ఐదుగురు అనుచరులను అరెస్ట్ చేశామని గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ ప్రకటించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైఎస్ భారతిపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ అనే నిందితుడిని అరెస్టు చేసి గుంటూరుకు తరలిస్తుండగా తన అనుచరులతో పోలీస్ వాహనాన్ని అనుసరించారు గోరంట్ల మాధవ్. కారు ఆపి మరీ పోలీస్ కస్టడీలో ఉన్న నిందితుడిపై గోరంట్ల మాధవ్ దాడికి పాల్పడ్డారని ఎస్పీ తెలిపారు. మంగళగిరి రూరల్ పోలీసులు గోరంట్ల మాధవ్, అతని అనుచరుల బారి నుండి నిందితుడిని రక్షించి గుంటూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి తీసుకొస్తుండగా మరలా గోరంట్ల మాధ వ్అతని అనుచరులు పోలీస్ వాహనాన్నితమ వాహనాలతో వెంబడిస్తూ నిందితుడిని , పోలీసులను భయభ్రాంతులకు గురి చేశారని ఎస్పీ తెలిపారు. పోలీస్ కస్టడీలో ఉన్న నిందితుడిపై దాడికి పాల్పడటం, పోలీస్ విధులకు ఆటంకం కలిగించడాన్ని తీవ్రంగా పరిగణించి భవిష్యత్తులో ఎవరూ కూడా ఇటువంటి నేరపూరిత చర్యలకు పాల్పడకుండా ఉండాలని గోరంట్ల.మాధవ్ మరియు అతని అనుచరులపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేశామని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా చట్ట వ్యతిరేక బృందాన్ని పోగుచేయడం. ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి గురించి అసభ్యకరంగా , వ్యక్తిగత దూషణలకు పాల్పడటం వంటి పలు ఘటనలకు సంబంధించి గోరంట్ల మాధవ్ పై కేసులు నమోదై ఉన్నాయన్నారు. అలాగే ఒక పోక్సో కేసుతో పాటు 04 ఇతర కేసులు కూడా నమోదయ్యాయని ఎస్పీ తెలిపారు. గోరంట్ల మాధవ్ మాజీ సీఐ . ఎంతో మంది నిందితుల్ని, నేరస్తుల్ని అలా మీడియా ముందు నిలబెట్టి ఉంటారు..ఇప్పుడు ఆయనే అలా నిలబడాల్సి వచ్చింది. మీడియా ముందు ఆయనను ప్రవేశ పెట్టేందుకు తీసుకు వచ్చే సమయంలో.. ఆయన పోలీసులతో వాగ్వాదానికి దిగారు. తాము మాజీ పోలీసు అధికారినని..మాజీ ఎంపీనని.. మీడియా ముందు ఎలా నిలబెడతారని ఆయన పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అయితే పోలీసుల కస్టడీలో ఉన్న ఆయనకు ముసుగేసి మీడియా ముందు ప్రవేశ పెట్టి.. ఆ తర్వాత కోర్టుకు తరలించారు. మాజీ ఎంపీగా ఉన్న ఆయన దుందుడుకుగా మాట్లాడుతూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూంటారు. మామూలుగా అయితే ఆయన అరెస్టు అయ్యే వారు కాదు. అరెస్టు చేస్తారని తెలిసి కూడా ఆయన పోలీసుల కస్టడీలో ఉన్న నిందితుడ్ని పోలీసులపై దౌర్జన్యం చేసి మరీ దాడి చేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఆయనను అడ్డుకోవడానికి ఓ పోలీసు అధికారి చెంప చెళ్లుమనిపించారని చెబుతున్నారు. ఇప్పుడు గోరంట్ల మాధవ్ .. జైల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది

# కాకాణి కోసం ప్రత్యేక బృందాలు

నెల్లూరు, ఏప్రిల్ 12, వైసీపీ ప్రభుత్వ హయాంలో అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ పార్టీ నేతలపై కూటమి సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టిందట. అందులో భాగంగానే క్వార్ట్జ్ అక్రమ తవ్వకం, దోపిడీ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటూ విచారణకు రాకుండా తప్పించుకుని తిరుగుతున్న మాజీ మంత్రి, వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి చుట్టూ పోలీసులు ఉచ్చు బిగిస్తున్నారు. విచారణకు హాజరుకాకపోవడంతో ఇక లాభంలేదని ఆయనపై లుకౌట్ నోటీసులు జారీచేశారట. దీంతో ఆయన విదేశాలకు పారిపోకుండా విమానాశ్రయాల్లోనే అడ్డుకోవచ్చన్నది పోలీసుల ప్లాన్ గా తెలుస్తోంది.క్వార్ట్జ్ అక్రమ తవ్వకాల కేసులో కాకాణిపై కేసు నమోదు కావడం, విచారణకు రావాలని ఎన్నిసార్లు నోటీసులిచ్చినా ఆయన లెక్కచేయడంలేదట. నోటీసులను తీసుకునేందుకు కాకాణి ఇంట్లో ఉండడంలేదంట. అయితే ముందస్తు బెయిల్ ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించడం.. తదితర పరిణామాల నేపథ్యంలో కొద్ది రోజులుగా కాకాణి ఎవ్వరికీ కన్పించకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారట.ముఖ్యంగా హైకోర్టు ఆయన బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేయడంతో..కాకాణిని అరెస్ట్ చేసేందుకు పోలీసులు అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా గాలిస్తున్నారంట. కాకాణి కోసం దాదాపు 7 ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయని సమాచారం. ఏపీతో పాటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాల్లో సైతం వేటాడుతున్నట్లు సమాచారం. కాకాణి కన్పిస్తే చాలు వెంటనే అరెస్టు చేసేందుకు పోలీసులు రెడీగా ఉన్నారంట.ఇక వైసీపీ హయాంలో మద్యం స్కాం వ్యవహారం మొత్తం కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి చుట్టే తిరుగుతోందట. దీంతో సిట్ విచారణకు రావాలంటూ కసిరెడ్డికి ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినా..ఆయన కంటిన్యూస్‌గా డుమ్మా కొడుతున్నారంట. బుధవారం విచారణకు రాకపోవడంతో మళ్లీ నోటీసులు ఇచ్చారంట అధికారులు.మరి ఈసారైనా కసిరెడ్డి విచారణకు వెళ్తారా..ఒకవేళ వెళ్లకుంటే సిట్ అధికారులు ఏం చేయబోతున్నారనే ఉత్కంఠ మొదలైంది. 3రోజుల క్రితం కసిరెడ్డికి నోటీసులు ఇచ్చేందుకు వెళ్ళిన సమయంలో కూడా హైదరాబాద్‌లో ఆయన లేరని అధికారులు గుర్తించారట. దీంతో ఆయన ఇంటికి నోటీసులు అంటించి, ఆయన బంధువులకు కూడా నోటీసులు ఇచ్చారట పోలీసులు. ఇంతకుముందు రెండు సార్లు నోటీసులు ఇచ్చినా కూడా కసిరెడ్డి మాత్రం విచారణకు హాజరుకాకుండా డుమ్మాలు కొడుతున్నారంట.వైసీపీ హయాంలో వేల కోట్ల లిక్కర్ అవినీతి జరిగిందని ప్రతిపక్షంలో ఉన్న సమయంలో టీడీపీ ఆరోపించిన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లిక్కర్ స్కాంపై స్కాన్ చేయాల్సిందే అంటూ విచారణకు ఆదేశించింది ప్రభుత్వం. ఐతే వైసీపీ హయాంలో కీలకంగా వ్యవహరించిన విజయ సాయిరెడ్డి..పార్టీకి రాజీనామా చేసిన తర్వాత లిక్కర్ స్కాంలో కర్మ, కర్త, క్రియ అంతా కసిరెడ్డి అంటూ ఆరోపించి పెద్ద బాంబే పేల్చారు. దీంతో అధికారులు కసిరెడ్డిపాత్రపై ఫోకస్ పెట్టి ఆధారాలు సేకరించే పనిలో నిమగ్నమైఉన్నారంట.2019 ఎన్నికలకు ముందు జగన్‌తో కలసి పనిచేసిన కసిరెడ్డి?వైసీపీ రాగానే ప్రభుత్వ ఐటీ సలహాదారుగా వ్యవహరించారు. ఆ పదవిలో ఉంటూనే తెరవెనుక మద్యం కుంభకోణంలో ప్రధాన పాత్ర పోషించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. కసిరెడ్డి విదేశాల్లో ఉన్న సమయంలోనే అక్కడ లిక్కర్ బిజినెస్ చేసినట్లు అప్పట్లో సోషల్ మీడియాలో వార్తలు గుప్పుమన్నాయి.ఏ లిక్కర్ కంపెనీ నుంచి ఎంత సరుకు కొనాలో..ఏరోజు, ఏ బ్రాండ్లు ఎంత మేరకు విక్రయించాలో ఇదంతా కసిరెడ్డే నిర్ణయించేవారని రాజకీయవర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఐతే నోటీసులకు కూడా కసిరెడ్డి స్పందించకపోవడంతో ఇక ఆయనకు కూడా లుకౌట్ నోటీసులు జారీచేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారట. మరి కసిరెడ్డి పోలీసుల నోటీసులకు స్పందించి వాచారణకు హాజరవుతారా లేక కాకాణిలాగే అజ్ఞాతంలోనే ఉంటారా అన్నది రాబోయే రోజుల్లో తేలిపోనుంది.

# మామిడిపండుతో అందం, ఆరోగ్యం, శృంగార సామర్థ్యం!



సీజనల్ పండు మామిడి పండు వచ్చేసింది. వేసవికాలంలో మాత్రమే దొరికే ఈ సీజనల్ పండు ఎంతో ప్రత్యేకమైనది. పండ్ల రారాజుగా చెప్పుకునే మామిడి పండ్లను ప్రతి ఒక్కరూ ఇష్టంగా తింటారు. మామిడి పండ్లను తినడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు మాత్రమే కాదు అందం కూడా పెరుగుతుంది .అంతేకాదు మామిడిపండు శృంగార సామర్థ్యాన్ని కూడా ఇట్టే పెంచుతాయి. మరి ఎన్నో విశేష గుణాలు ఉన్న మామిడిపండ్ల యొక్క గొప్పతనాన్ని తెలుసుకుందాం రండి. మామిడి పండుతో చర్మం నిగారింపు మామిడి పండుతో అందం ఇనుమడించబడుతుంది. చర్మం నిగారింపును సొంతం చేసుకుంటుంది. మామిడిపండు అందరికీ నచ్చేలా రుచి మాత్రమే కాకుండా బోలెడన్ని పోషకాలతో కూడుకొని ఉంటుంది. మామిడి పండ్లలో విటమిన్ ఏ, విటమిన్ ఈ మన చర్మంపై యాక్నే సమస్యలను, ఇతర చర్మ సమస్యలను తొలగిస్తాయి. మామిడి పండ్లను తినడం వల్ల చర్మం హైడ్రేట్ అవుతుంది. ముడతలు, మచ్చలు పోయి, చర్మం నిగారింపును సొంతం చేసుకుంటుంది. మామిడితో హైబీపీకి చెక్.. ఇంకా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఇక మామిడి పండ్లు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయి. మామిడిపండ్లలో ఉండే బీటా కెరోటిన్ ఆస్తమా నుంచి మనకు ఉపశమనం కలిగిస్తుంది. రక్తపోటు సమస్యతో బాధపడే వారు మామిడి పండ్లను తింటే మంచిది. మామిడిపండులో ఉండే పొటాషియం, మెగ్నీషియం అధిక రక్తపోటు సమస్యను తగ్గిస్తుంది. మామిడి పండులో విటమిన్ సి, ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల ఇవి మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి దోహదం చేస్తాయి. మామిడి పండ్లను తింటే ఈ సమస్యలకు చెక్ జీర్ణ సంబంధమైన సమస్యలతో బాధపడేవారు మామిడి పండ్లను తింటే జీర్ణ సమస్యలు తగ్గుతాయి. మామిడి పండులో ఉండే పోషకాలు మన శరీరానికి మాత్రమే కాదు మన తల వెంట్రుకల కుదుళ్లకు కూడా బలాన్ని చేకూరుస్తాయి. మన జుట్టును ఆరోగ్యంగా పెరిగేలా చేస్తాయి. మామిడి పండ్లు శరీరంలోని రక్తహీనతను తగ్గిస్తాయి. కంటి సమస్యలు రాకుండా చేస్తాయి .వివిధ రకాల క్యాన్సర్ల నుండి కాపాడతాయి. అయితే ఈ జబ్బులు గ్యారెంట పురుషులలో సెక్స్ సామర్థ్యం పెంచే మామిడిపండు ఇక మామిడి పండులో ఉండే పోషకాలు పురుషులలో శృంగార సామర్థ్యం బాగా పెంచుతాయి. శృంగార ఉద్దీపనకు మాత్రమే కాకుండా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగించే మామిడి పండును తినడం మంచిది. అయితే అతిగా తినడం మాత్రం అనారోగ్యాలకు దారితీస్తుంది.

# ఛాతీలో మంటను తేలిగ్గా తీసుకుంటున్నారా? ఇది ఎంత డేంజరో తెలుసా?

గుండెల్లో మంట లేదా ఛాతీలో మంట అనేది చాలామందికి అనుభవమయ్యే ఒక సాధారణ సమస్య. దీనిని తేలికగా తీసుకోకూడదు. ఇది కేవలం ఆహారం సరిగా జీర్ణం కాకపోవడం వల్ల వచ్చే సాధారణ సమస్య మాత్రమే కాదు, కొన్నిసార్లు ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు సంకేతం కూడా కావచ్చు. ఛాతీలో మంట అనేది ఛాతీ భాగంలో, ముఖ్యంగా గుండె వెనుక భాగంలో మంటగా అనిపించే ఒక అనుభూతి. ఇది సాధారణంగా కడుపులో యాసిడ్ అన్నవాహికలోకి తిరిగి వచ్చినప్పుడు వస్తుంది. అన్నవాహిక అనేది ఆహారాన్ని నోటి నుండి కడుపుకు తీసుకువెళ్ళే గొట్టం. కడుపులో యాసిడ్ అన్నవాహికలోకి ప్రవేశించినప్పుడు, అది అన్నవాహిక యొక్క సున్నితమైన పొరను చికాకుపెడుతుంది, దీనివల్ల మంట, నొప్పి లేదా అసౌకర్యం కలుగుతుంది. ఛాతీలో మంటకు కారణాలు ఏమిటి? ఛాతీలో మంటకు అనేక కారణాలు ఉన్నాయి. వాటిలో యాసిడ్ రిఫ్లక్స్ ఒకటి. ఇది ఛాతీలో మంటకు ప్రధాన కారణం. కడుపులోని యాసిడ్ అన్నవాహికలోకి తిరిగి వచ్చినప్పుడు యాసిడ్ రిఫ్లక్స్ సంభవిస్తుంది. ఇది కడుపు , అన్నవాహిక మధ్య ఉండే కండరం సరిగా మూసుకోవడంలో విఫలమైనప్పుడు జరుగుతుంది. గ్యాస్ట్రోఎసోఫాగియల్ రిఫ్లక్స్ వ్యాధి (ఇది దీర్ఘకాలిక యాసిడ్ రిఫ్లక్స్. ఆ ఉన్నవారిలో తరచుగా మరియు తీవ్రమైన ఛాతీలో మంట అనుభూతి కలుగుతుంది. హైటల్ హెర్నియా ఇది కడుపు యొక్క కొంత భాగం డయాఫ్రాగమ్ (ఛాతీ – ఉదరంను వేరుచేసే కండరం) ద్వారా ఛాతీలోకి చొచ్చుకు వచ్చినప్పుడు హైటల్ హెర్నియా ఏర్పడుతుంది. ఇది యాసిడ్ రిఫ్లక్స్‌కు కారణమవుతుంది. అంతే కాకుండా అధిక బరువు ఉండటం కడుపుపై ఒత్తిడిని పెంచుతుంది, ఇది యాసిడ్ రిఫ్లక్స్‌కు దారితీస్తుంది. మహిళలకు గర్భధారణ సమయంలో హార్మోన్ల మార్పులు, కడుపుపై పెరిగిన ఒత్తిడి యాసిడ్ రిఫ్లక్స్‌కు కారణమవుతాయి. ధూమపానం: ధూమపానం అన్నవాహిక కండరాన్ని బలహీనపరుస్తుంది . యాసిడ్ రిఫ్లక్స్‌కు దోహదం చేస్తుంది. కొన్ని ఆహారాలు , పానీయాలు, ముఖ్యంగా కొవ్వు పదార్థాలు, కారంగా ఉండేవి, చాక్లెట్, కెఫిన్ , ఆల్కహాల్ యాసిడ్ రిఫ్లక్స్‌ను ప్రేరేపిస్తాయి. అంతే కాకుండా కొన్ని మందులు, నొప్పి నివారణలు, కొన్ని యాంటీబయాటిక్స్, రక్తపోటు మందులు వంటివి ఛాతీలో మంటను కలిగిస్తాయి. మానసిక ఒత్తిడి,ఆందోళన కూడా ఛాతీలో మంటను పెంచుతాయి. ఖనీలివతీవట ఃఎ ఛాతీలో మంట యొక్క లక్షణాలు: ఛాతీలో మంట యొక్క ప్రధాన లక్షణం ఛాతీలో మంటగా అనిపించడం. ఇది సాధారణంగా భోజనం చేసిన తర్వాత లేదా పడుకున్నప్పుడు మరింత తీవ్రమవుతుంది. అంతేకాకుండా పుల్లని లేదా చేదు రుచి నోటిలోకి రావడం. గుండెల్లో వికారం, కడుపు ఉబ్బరం, గొంతు నొప్పి లేదా బొంగురుపోవడం, పొడి దగ్గు, మింగడంలో ఇబ్బంది. ఛాతీలో మంటను తగ్గించే మార్గాలు: ఛాతీలో మంటను తగ్గించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. కొన్ని జీవనశైలి మార్పులు, కొన్ని వైద్య చికిత్సలు సహాయపడతాయి. చిన్న మొత్తాలలో, తరచుగా తినండి. ఒకేసారి ఎక్కువ తినడం మానుకోండి. కొవ్వు పదార్థాలు, కారంగా ఉండేవి, చాక్లెట్, కెఫిన్, ఆల్కహాల్, పుల్లని పండ్లను తగ్గించండి. భోజనం చేసిన వెంటనే పడుకోవడం మానుకోండి. భోజనం చేసిన కనీసం 2–3 గంటల తర్వాత పడుకోండి. నిద్రించేటప్పుడు తల భాగం కొంచెం ఎత్తులో ఉండేలా దిండు పెట్టుకోండి. అంతే కాకుండా అధిక బరువు లేదా ఊబకాయం ఉంటే, బరువు తగ్గడం ఛాతీలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. ధూమపానం ఛాతీలో మంటను తీవ్రతరం చేస్తుంది. ధూమపానం మానుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఆల్కహాల్ కూడా ఛాతీలో మంటను పెంచుతుంది. ఆల్కహాల్ సేవనాన్ని తగ్గించడం లేదా పూర్తిగా మానేయడం మంచిది. యోగా, ధ్యానం, వ్యాయామం లేదా మీకు నచ్చిన ఇతర పద్ధతుల ద్వారా ఒత్తిడిని తగ్గించుకోండి. వైద్య చికిత్సలు:



యాంటాసిడ్లు ఇవి కడుపులోని యాసిడ్‌ను తటస్థీకరిస్తాయి . తక్షణ ఉపశమనాన్ని అందిస్తాయి. కానీ ఇవి తాత్కాలిక ఉపశమనం మాత్రమే. ఊ2 బ్లాకర్స్ కడుపులో యాసిడ్ ఉత్పత్తిని తగ్గిస్తాయి. ఇవి యాంటాసిడ్ల కంటే ఎక్కువసేపు ఉపశమనాన్ని అందిస్తాయి. ప్రోటాన్ పంప్ ఇన్హిబిటర్స్ ఇవి కడుపులో యాసిడ్ ఉత్పత్తిని గణనీయంగా తగ్గిస్తాయి. ఇవి తీవ్రమైన ఛాతీలో మంట , చికిత్సలో ప్రభావవంతంగా ఉంటాయి. వీటిని వైద్యుల సలహా మేరకు మాత్రమే ఉపయోగించాలి. ఛాతీలో మంట సాధారణంగా ప్రమాదకరమైనది కాదు, కానీ కొన్నిసార్లు ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చు. తీవ్రమైన ఛాతీ నొప్పి, ఛాతీ నొప్పి ఛాతీ నుండి చేయి, దవడ లేదా వీపుకు వ్యాపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చెమటలు పట్టడం, వికారం లేదా వాంతులు, బరువు తగ్గడం, మలం నల్లగా రావడం లేదా రక్తంతో కూడిన వాంతులు. ఈ లక్షణాలు గుండెపోటు లేదా ఇతర తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చు. ఈ లక్షణాలను కలిగి ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించండి. ఛాతీలో మంట అనేది చాలామందికి సాధారణంగా అనుభవమయ్యే సమస్య. జీవనశైలి మార్పులు , సరైన చికిత్సతో దీనిని తగ్గించుకోవచ్చు. ఒకవేళ లక్షణాలు తీవ్రంగా ఉంటే లేదా ఇతర ప్రమాదకర లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. మీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించండి!

# మధుమేహం, కిడ్నీ సమస్యలు ఉన్నవారు మామిడి పండ్లు తింటే డేంజరా?

మామిడి పండు... పండ్లలో రారాజు! రుచికి మారుపేరు!! వేసవి కాలంలో మామిడి పండును ఇష్టపడని వారుండరు అంటే అతిశయోక్తి కాదు. చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అందరూ మామిడి పండును ఎంతో ఇష్టంగా తింటారు. మామిడి పండు రుచిగానే కాదు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. మామిడి పండులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరానికి శక్తిని ఇవ్వడమే కాకుండా అనేక వ్యాధుల నుండి రక్షిస్తాయి. అయితే, మామిడి పండు ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ, కొంతమంది కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మామిడి పండును తినకూడదు. ఎందుకంటే మామిడి పండు వారి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. మరి ఏయే సమస్యలు ఉన్నవారు మామిడి పండును తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం. మధుమేహం మధుమేహం ఉన్నవారు మామిడి పండును తినకూడదు. ఎందుకంటే మామిడి పండులో చక్కెర శాతం ఎక్కువ. మామిడి పండు తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగిపోతాయి. ఇది మధుమేహాన్ని మరింత ప్రమాదకరంగా మారుస్తుంది. మధుమేహం ఉన్నవారు మామిడి పండు తినాలని అనుకుంటే వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. ఒకవేళ వైద్యులు తినమని చెబితే, తక్కువ మొత్తంలో తినవచ్చు. కానీ, ఎక్కువగా తినకూడదు. మామిడి పండుకు బదులుగా తక్కువ చక్కెర శాతం ఉన్న పండ్లను తినడం మంచిది. ఉదాహరణకు, జామకాయ, బొప్పాయి, పుచ్చకాయ వంటి పండ్లను తినవచ్చు. అలెర్జీలు కొంతమందికి మామిడి పండు తింటే అలెర్జీ వస్తుంది. మామిడి పండులో ఉండే కొన్ని పదార్థాల వల్ల అలెర్జీ వస్తుంది. మామిడి పండు అలెర్జీ ఉన్నవారికి దురద, దద్దుర్లు, వాపు, శ్వాస తీసుకోవడంలో





ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఒకవేళ మీకు మామిడి పండు తిన్న తర్వాత ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే మామిడి పండు తినడం ఆపేయాలి. అంతేకాకుండా వైద్యుడిని సంప్రదించి చికిత్స తీసుకోవాలి. మామిడి పండు అలెర్జీ ఉన్నవారు మామిడి పండును తినకపోవడమే మంచిది. 5 5 కిడ్నీ సమస్యలు (ఐతిటనివఎ కిడ్నీ సమస్యలు ఉన్నవారు మామిడి పండును తినకూడదు. మామిడి పండులో పొటాషియం ఎక్కువ. కిడ్నీలు సరిగా పనిచేయకపోతే శరీరంలో పొటాషియం స్థాయిలు పెరుగుతాయి. ఇది గుండెకు ప్రమాదకరంగా మారుతుంది. కిడ్నీ సమస్యలు ఉన్నవారు మామిడి పండు తినాలని అనుకుంటే వైద్యుల సలహా తీసుకోవడం తప్పనిసరి. ఒకవేళ వైద్యులు తినమని చెబితే, తక్కువ మొత్తంలో తినవచ్చు. కానీ, ఎక్కువగా తినకూడదు. కిడ్నీ సమస్యలు ఉన్నవారు పొటాషియం తక్కువగా ఉండే పండ్లను తినడం మంచిది. ఉదాహరణకు, ఆపిల్, ద్రాక్ష, స్ట్రాబెర్రీ వంటి పండ్లను తినవచ్చు. ంశ్రీబనీ ఖీవజీట తుట్టెలు తుట్టెలుగా జుట్టు రాలుతుందా.. ఇక చింతించకండి.. ఉదయాన్నే ఇది ట్రై చేయండి.! గుండెల్లో మంట గుండెల్లో మంట సమస్య ఉన్నవారు మామిడి పండును తినకూడదు. మామిడి పండు పులుపు స్వభావం కలిగి ఉంటుంది. ఇది గుండెల్లో మంటను మరింత పెంచుతుంది. గుండెల్లో మంట సమస్య ఉన్నవారు మామిడి పండు తినాలని అనుకుంటే తక్కువ మొత్తంలో తినవచ్చు. కానీ, ఎక్కువగా తినకూడదు. అంతేకాకుండా భోజనం చేసిన వెంటనే మామిడి పండు తినకూడదు. భోజనం చేసిన తర్వాత కొంత సమయం గడిచిన తర్వాత తినడం మంచిది. గుండెల్లో మంట సమస్య ఉన్నవారు పులుపు తక్కువగా ఉండే పండ్లను తినడం మంచిది. ఉదాహరణకు, అరటిపండు, బొప్పాయి, పుచ్చకాయ వంటి పండ్లను తినవచ్చు. బరువు తగ్గాలనుకునేవారు బరువు తగ్గాలనుకునేవారు మామిడి పండును తక్కువగా తినాలి. మామిడి పండులో క్యాలరీలు ఎక్కువ. మామిడి పండు ఎక్కువగా తింటే బరువు పెరిగే అవకాశం ఉంది. బరువు తగ్గాలనుకునేవారు మామిడి పండు తినాలని అనుకుంటే తక్కువ మొత్తంలో తినవచ్చు. కానీ, ఎక్కువగా తినకూడదు. అంతేకాకుండా వ్యాయామం చేయడం ద్వారా బరువును నియంత్రించుకోవచ్చు. బరువు తగ్గాలనుకునేవారు క్యాలరీలు తక్కువగా ఉండే పండ్లను తినడం మంచిది. ఉదాహరణకు, పుచ్చకాయ, జామకాయ, బొప్పాయి వంటి పండ్లను తినవచ్చు. ంటలవతీబితిబవఎవనిబి చిన్న పిల్లలు చిన్న పిల్లలకు మామిడి పండును పరిమితంగా ఇవ్వాలి. చిన్న పిల్లలు ఒకేసారి ఎక్కువ మామిడి పండు తింటే కడుపు నొప్పి, విరేచనాలు వచ్చే అవకాశం ఉంది. చిన్న పిల్లలకు మామిడి పండు ఇవ్వాలని అనుకుంటే తక్కువ మొత్తంలో ఇవ్వాలి. అంతేకాకుండా మామిడి పండును గుజ్జుగా చేసి ఇవ్వడం మంచిది. చిన్న పిల్లలకు ఇతర పండ్లను కూడా ఇవ్వడం చాలా ముఖ్యం. గర్భిణులు, బాలింతలు గర్భిణులు, బాలింతలు మామిడి పండును పరిమితంగా తినాలి. మామిడి పండు వేడి స్వభావం కలిగి ఉంటుంది. మామిడి పండు ఎక్కువగా తింటే శరీరంలో వేడి పెరుగుతుంది. ఇది గర్భిణులు, బాలింతలకు మంచిది కాదు. గర్భిణులు, బాలింతలు మామిడి పండు తినాలని అనుకుంటే వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. ఒకవేళ వైద్యులు తినమని చెబితే, తక్కువ మొత్తంలో తినవచ్చు. కానీ, ఎక్కువగా తినకూడదు. గర్భిణులు, బాలింతలు ఇతర పండ్లను కూడా తినడం చాలా ముఖ్యం. అంతే కాకుండా లేటెక్స్ అలెర్జీ ఉన్నవారికి మామిడి పండు తింటే అలెర్జీ వచ్చే అవకాశం ఉంది. ఫ్రక్టోజ్ అసహనం ఉన్నవారికి మామిడి పండు తింటే కడుపు నొప్పి, విరేచనాలు వచ్చే అవకాశం ఉంది. కొన్ని రకాల మందులు వాడుతున్నవారు మామిడి పండు తినకూడదు. మామిడి పండు మందుల ప్రభావంపై ప్రభావం చూపవచ్చు. మామిడి పండు ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ, ఈ సమస్యలు ఉన్నవారు మామిడి పండును తినకూడదు. ఒకవేళ మీకు ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే మామిడి పండు తినే ముందు వైద్యుల సలహా తీసుకోవడం చాలా ముఖ్యం. ఆరోగ్యమే మహాభాగ్యం! కాబట్టి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి.

# తుట్టెలు తుట్టెలుగా జుట్టు రాలుతుందా.. ఇక చింతించకండి.. ఉదయాన్నే ఇది ట్రై చేయండి.!

కరివేపాకు, సుగంధభరితమైన ఆకుకూర, భారతీయ వంటకాలలో ఒక ముఖ్యమైన పదార్థం. ఇది ఆహారానికి రుచిని ఇవ్వడమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంది. కరివేపాకులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. కరివేపాకు నీటిని ఖాళీ కడుపుతో తాగడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి.. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: ఖాళీ కడుపుతో కరివేపాకు నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కరివేపాకులో జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపించే గుణాలు ఉన్నాయి. ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. మలబద్ధకం, వికారం, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. కరివేపాకులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది, ఇది మలబద్ధకాన్ని నివారించడానికి , ప్రేగు కదలికలను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. అయితే ఈ జబ్బులు గ్యారెంటీ “ శరీరాన్ని డీటాక్సిఫై చేస్తుంది: కరివేపాకు నీరు సహజమైన డీటాక్సిఫైయర్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలోని టాక్సిన్స్‌ను తొలగించడానికి సహాయపడుతుంది , రక్తాన్ని శుద్ధి చేస్తుంది. కరివేపాకులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి, కణాలను నష్టం నుండి రక్షించడానికి సహాయపడతాయి. శరీరాన్ని డీటాక్సిఫై చేయడం వల్ల చర్మం ఆరోగ్యం మెరుగుపడుతుంది, రోగనిరోధక శక్తి పెరుగుతుంది మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: కరివేపాకు నీరు మధుమేహం ఉన్నవారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కరివేపాకులో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే గుణాలు ఉన్నాయి. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడానికి , గ్లూకోజ్ శోషణను తగ్గించడానికి సహాయపడుతుంది. మధుమేహం ఉన్నవారు ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో కరివేపాకు నీరు తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవచ్చు. బరువు తగ్గడానికి సహాయపడుతుంది: బరువు తగ్గాలనుకునే వారికి కరివేపాకు నీరు అద్భుతమైన పానీయం. ఇది జీవక్రియను పెంచడానికి, కొవ్వును కరిగించడానికి సహాయపడుతుంది. కరివేపాకులో కొవ్వును కరిగించే గుణాలు ఉన్నాయి. ఇది శరీరంలో కొవ్వు నిల్వలను తగ్గించడానికి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. కరివేపాకు నీరు తక్కువ కేలరీల పానీయం , ఇది ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది, ఇది అతిగా తినడాన్ని నివారించడానికి సహాయపడుతుంది.జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: కరివేపాకు నీరు జుట్టు ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఇది జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి, జుట్టు రాలడాన్ని తగ్గించడానికి, జుట్టును బలంగా , ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. కరివేపాకులో జుట్టు పెరుగుదలకు అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది జుట్టు కుదుళ్లను బలపరుస్తుంది, జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. కరివేపాకు నీరు తెల్ల జుట్టును నివారించడానికి కూడా సహాయపడుతుంది. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: కరివేపాకు నీరు చర్మ ఆరోగ్యానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది చర్మాన్ని శుభ్రపరచడానికి, మచ్చలను తగ్గించడానికి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. కరివేపాకులో యాంటీ బాక్టీరియల్ , యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి, ఇవి చర్మ వ్యాధులను నివారించడానికి



సహాయపడతాయి. కరివేపాకు నీరు మొటిమలు, మచ్చలు, ఇతర చర్మ సమస్యలను తగ్గించడానికి సహాయపడుతుంది. ఇది ఎంత డేంజరో తెలుసా?” కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది: కరివేపాకు నీరు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడానికి సహాయపడుతుంది. కరివేపాకులో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించే గుణాలు ఉన్నాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: కరివేపాకు నీరు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. కరివేపాకులో యాంటీఆక్సిడెంట్లు , విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి, ఇవి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. రోగనిరోధక శక్తి పెరగడం వల్ల శరీరం వ్యాధులతో పోరాడటానికి , ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది. కరివేపాకు నీటిని ఎలా తయారు చేయాలి: కరివేపాకు నీటిని తయారు చేయడం చాలా సులభం. ఒక గ్లాసు నీటిలో 10–15 కరివేపాకు ఆకులను వేసి, 5–10 నిమిషాలు మరిగించండి. నీటిని చల్లారనివ్వండి , ఆకులను వడకట్టండి. ఈ నీటిని ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో త్రాగాలి. ఈ నీటిలో అవసరమైతే తేనె , నిమ్మకాయ కలుపుకోని తాగొచ్చు. తరచూ ఇలా చేయడం వల్ల మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కరివేపాకు నీరు సాధారణంగా సురక్షితమైనది, కానీ కొంతమందికి ఇది అలెర్జీ ప్రతిచర్యలకు కారణం కావచ్చు. మీరు ఏదైనా ఆరోగ్య సమస్యలతో బాధపడుతుంటే, కరివేపాకు నీరు త్రాగే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం..




# అర్జున్ సన్నాఫ్ వైజయంతి.. కాన్ఫిడెన్స్ ఏ రేంజ్ లో ఉందంటే.



: నందమూరి కళ్యాణ్ రామ్ కెరీర్‌లో అర్జున్ సన్నాఫ్ వైజయంతి అనే సినిమా ప్రత్యేకంగా నిలవబోతున్నట్లు అర్థమవుతుంది. కథ విన్న మొదటి రోజునుంచి కళ్యాణ్ రామ్‌కు ఈ సినిమా మీద కాన్ఫిడెన్స్ మామూలుగా లేదట. ప్రతి అడుగులోనూ, క్యాస్టింగ్ నుండి షూటింగ్ వరకూ, ప్రొమోషన్ వరకు.. అతను సొంత సినిమాలా జాగ్రత్తగా చూసుకుంటున్నాడు. ఇది ఒక మామూలు ప్రాజెక్ట్ కాదు, కళ్యాణ్ రామ్ వ్యక్తిగతంగా కనెక్ట్ అయ్యేలా ఉన్న కథ కావడమే కారణం.ఈ సినిమాలో విజయశాంతిని తల్లి పాత్రకు తీసుకోవడం బిగ్ అడ్వాంటేజ్ గా మారింది. ఆమెకు కథ నచ్చితేనే ఓకే చెబుతారు. అలాంటి సీనియర్ లెజెండ్ ఓ మదర్ క్యారెక్టర్‌కు ఓకే చెప్పింది అంటే.. ఈ కథలోని కంటెంట్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం ఉంది. విజయంలో కీలకమైన ఎమోషన్, తల్లి కొడుకు మధ్య బంధం ప్రధాన ఆకర్షణగా నిలవబోతోంది. ఈ సినిమాలో కళ్యాణ్ రామ్ నటనకు మంచి స్కోప్ ఉందని టాక్ వినిపిస్తోంది. అర్జున్ పాత్రలో కళ్యాణ్ రామ్ ఒక బాధ్యతగల కుమారుడిగా కనిపించనున్నాడు. కుటుంబాన్ని కాపాడే కోణంలో ఆయన దూకుడు, సెంటిమెంట్ రెండు కలిసి కలబోతగా నడవబోతున్నాయి. ముఖ్యంగా ఎమోషనల్ సీన్స్ తో పాటు హై ఓల్టేజ్ యాక్షన్ సీక్వెన్సులు ఆయన స్టైల్‌కు తగ్గట్టుగానే ఉండనున్నాయి. ఇదంతా చూడటానికి స్క్రీన్ మీద క్లాస్ అండ్ మాస్ కలయిక అనే ఫీల్‌ను ఇవ్వబోతోందన్న అభిప్రాయం ట్రేడ్ సర్కిల్స్ లో వ్యక్తమవుతోంది. ఇప్పటికే ప్రొమోషన్లలో కళ్యాణ్ రామ్ యాక్టివ్ గా పాల్గొంటున్న తీరు ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటోంది. కొన్ని రోజులుగా ప్రెస్ మీట్లు, ట్రావెల్ ప్రోగ్రామ్స్, కాలేజీ ఈవెంట్లలో ఆయన పాల్గొంటూ సినిమాపై హైప్‌ను పెంచుతున్నారు. ఇంతకాలం గ్యాప్ తర్వాత బిజీగా ప్రచారం చేస్తున్న కళ్యాణ్ రామ్ ను చూసి అభిమానులు ఆనందంగా ఫ్లెక్సీలు, ర్యాలీలతో మద్దతు తెలియజేస్తున్నారు. ఆయన నమ్మకమే ఇప్పుడు సినిమా సక్సెస్ కీగా మారబోతోంది. ఈ సినిమాను ప్రదీప్ చిలుకూరి డైరెక్ట్ చేస్తున్నాడు. అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బాలుసు నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. మ్యూజిక్ డైరెక్టర్ అజనీష్ లోక్ నాథ్ సంగీతం ఇప్పటికే ఆకట్టుకుంటోంది. ఇక ఎన్టీఆర్ చేతుల మీదుగా ట్రైలర్ విడుదల కాబోతోంది. ఏప్రిల్ 18న గ్రాండ్ రిలీజ్ కానున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ట్రైలర్ విడుదలతో అర్జున్ క్రేజ్ మరో స్థాయికి చేరనుంది. ఇక బాక్సాఫీస్ వద్ద సినిమా ఎలాంటి కలెక్షన్స్ అందుకుంటుందో చూడాలి.

# అసలు మీరు ఎలా జీవిస్తున్నారు?:

: టాలీవుడ్, కోలీవుడ్‌లో సమానంగా ఆదరణ పొందిన స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్. ఇక ఇటీవల ఆమె నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీ విడుదలైంది. నాలుగు పదుల వయసులో కూడా ఆమె చెక్కుచెదరని అందంతో నేటితరం కుర్ర హీరోయిన్స్ కు పోటీగా నిలుస్తోంది. ఇక సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంభందం లేకుండా అవకాశాలు అందుకుంటోంది. అయితే సోషల్ మీడియాలో ట్రోల్స్ నుంచి ఎదురైన నెగటివ్ కామెంట్లకు అమ్మడు గట్టిగా కౌంటర్ ఇచ్చింది. లేటెస్ట్ గా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన స్టోరీ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఇందులో త్రిష కేవలం నెగటివ్ రివ్యూలనే కాదు, వ్యక్తిగత దూషణలు చేసే వారుపై కూడా తనదైన శైలిలో స్పందించింది. "షబాష్... మీరు ఎలా జీవిస్తున్నారు? సరిగా నిద్ర పడుతుందా? ఇతరుల గురించి అర్థం లేని కామెంట్లు పోస్టు చేయడం వల్ల నిజంగా రోజంతా మీకు సంతృప్తిగా ఉంటుంది అనుకుంటున్నారా?" అంటూ ట్రోల్స్‌పై ప్రశ్నలు గుప్పించింది. అంతేకాకుండా "మీ గురించి కాదు... మీ చుట్టూ ఉన్నవాళ్ల గురించి కూడా బాధగా ఉంది" అంటూ ఆమె ఎమోషనల్‌గా స్పందించింది. త్రిష ఈ మాటలు చెప్పడానికి కారణం గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో ఆమె పాత్రపై సోషల్ మీడియాలో వచ్చిన మిశ్రమ స్పందనలు. కొన్ని సమీక్షల్లో ఆమె నటనపై ప్రశంసలు వచ్చినా, కొంతమంది మాత్రం పెద్దగా ఆకట్టుకోలేదని కామెంట్లు చేశారు. వాటిలో కొన్ని ట్రోలింగ్ స్థాయికి దిగజారడంతో త్రిష ఇలా స్పందించాల్సి వచ్చింది. త్రిష ఇండస్ట్రీలో అడుగు పెట్టి 20 ఏళ్లకు పైనే అయ్యింది. ఈ క్రమంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న ఆమె నెగటివ్ కామెంట్స్ ను కూడా చాలానే చూసింది. కానీ ఈ రేంజ్ లో ఎప్పుడు రియాక్ట్ కాలేదు. కాబట్టి అమ్మడు



గతంలో వచ్చిన కామెంట్స్ కు అలాగే ఇప్పుడు వస్తున్న ట్రోల్స్ పట్ల ఏ విధంగా ఆలోచిస్తుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ రోజుల్లో ట్రోల్స్ మితిమీరిన విధంగా ఉంటున్నాయని ఆమె చెప్పకనే చెప్పేసింది. ఇక సినిమా విషయానికొస్తే, అజిత్ కుమార్ హీరోగా నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ విడుదలైన తొలి రోజే భారత్‌లో దాదాపు ?29.35 కోట్లు వసూలు చేసింది. అజిత్ అభిమానులు సినిమా మీద మంచి రెస్పాన్స్ ఇస్తుండగా, త్రిష పాత్రకు కూడా ఒక వర్గం ప్రేక్షకులు మద్దతు తెలుపుతున్నారు. ఈ సినిమాకి ఆదిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించగా, జీ.వి. ప్రకాష్ సంగీతాన్ని అందించారు. మొత్తానికి త్రిషా కేవలం తన పాత్రపై విమర్శలతోనే కాదు, వ్యక్తిగత దూషణల మీద గట్టి రిప్లై ఇచ్చింది. మరి ఆమె చేసిన కామెంట్స్ వలన, ట్రోలింగ్‌కు ఎంతవరకు బ్రేక్ పడుతుందో చూడాలి.

# హీటెక్కించేలా తమన్నా 'నషా'

బాలీవుడ్ స్టార్ హీరో అజయ్ దేవగన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ చిత్రం 'రైడ్ 2' 2) మే 1న విడుదల కానుంది. రాజ్ కుమార్ గుప్తా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా మీద ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఇదొక క్రైమ్ డ్రామా కాన్వాస్ మీద రూపొందుతున్న ప్రాజెక్ట్. మొదటి భాగం విజయవంతమైన తరుణంలో 'రైడ్ 2'పై ప్రేక్షకుల ఆసక్తి పెరిగింది. ఇక ఇప్పుడు ఈ సినిమాకు తమన్నా స్పెషల్ సాంగ్ "నషా" అదనపు ఆకర్షణగా మారింది.కాన్ఫిడెన్స్ ఏ రేంజ్ లో ఉందంటే.. తాజాగా విడుదలైన "నషా" అనే ఈ పాట యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతోంది. టి-సిరీస్ మ్యూజిక్ ద్వారా విడుదలైన ఈ సాంగ్‌కు ఇప్పటికే లక్షల్లో వ్యూస్ వచ్చాయి. తమన్నా గ్లామరస్ లుక్, ఎనర్జిటిక్ డాన్స్ స్టెప్పులు.. ఇవన్నీ మాస్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ పాటలో ఆమె గోల్డెన్ టాప్, వైట్ స్కర్ట్ లుక్‌లో కనిపించి ఓ రేంజ్‌లో సర్ ప్రైజ్ చేసింది. ఈ పాటకు జాస్మిన్ శాండ్‌లాస్, సచేత్ టాండన్, దివ్య కుమార్, సుమంతో ముఖర్జీ కలిసి గానం చేశారు. జానీ సాహిత్యం అందించగా, మ్యూజిక్‌ను 'వైట్ నాయిస్ కలెక్టివ్' అందించింది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ టెక్నీషియన్స్ పని చేసిన ఈ పాటలో వినిపించే రిథమ్, హుక్ లైన్స్ అన్నీ యూత్‌ని షేక్ చేస్తున్నాయి. ముఖ్యంగా తమన్నా స్టెప్పులు ఆకట్టుకుంటున్నాయి. పాట చిత్రీకరణ గ్రాండ్ గా జరగగా, మాస్ క్లాస్ ఆడియెన్స్‌కి ఇది పక్కా విజువల్ ఫీట్ లాగా మారింది.ఆయనకు అపోజిట్ గా రితేశ్ దేశ్‌ముఖ్ విలన్ పాత్రలో నటిస్తున్నారు. అలాగే ఈ సినిమాలో కీలక పాత్రల్లో వాని కపూర్, రాజత్ కపూర్ వంటి వారు కూడా ఉన్నారు. అయితే, తమన్నా చేసిన ఐటెం సాంగ్ ఇప్పుడు సినిమా ప్రమోషన్స్ లో ప్రధాన హైలైట్‌గా మారింది. ఇప్పటివరకు తమన్నా నటించిన ఐటెం సాంగ్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. అయితే "నషా" పాటలో ఆమె హావభావాలు, స్టెప్పులు, స్క్రీన్ ప్రెజెన్స్ చూస్తుంటే ఇది మరో చార్ట్ బస్టర్‌గా నిలవబోతోందని అనిపిస్తోంది. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ పాట మ్యూజిక్ రీల్స్, డాన్స్ కవర్స్ వైరల్ అవుతున్నాయి. ఈ సాంగ్ సక్సెస్ తో రైడ్ 2 బిజినెస్ కి మరింత ఊపు వచ్చే అవకాశం ఉంది. ఇక మొత్తంగా చూస్తే, తమన్నా "నషా"తో మాస్ ఆడియెన్స్‌ను థియేటర్లకు రప్పించే పనిలో పడ్డారు.







# అల్లు అర్జున్ – అట్లీ.. ఆమె రిజెక్ట్ చేసిందా?

స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్, మాస్ కమర్షియల్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో ఓ భారీ పాన్ వరల్డ్ మూవీ తెరకెక్కబోతోన్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌పై భారీ స్థాయిలో బజ్ క్రియేట్ అయింది. ఇటీవల విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియో ప్రేక్షకుల్లో మంచి హైప్ తెచ్చింది. విజువల్స్ దెబ్బకి, అట్లీ మేకింగ్ శైలికి మరోసారి అభిమానుల్లో నమ్మకమొచ్చింది. దీనికి తోడు హాలీవుడ్ స్థాయి వీఎఫ్ఎక్స్ స్టూడియోలతో కలిసి రూపొందిస్తున్న సినిమా కావడంతో ప్రాజెక్ట్‌పై ఆసక్తి ఇంకా పెరిగిపోయింది. ఇప్పటికే లాస్ ఏంజిల్స్ వెళ్లి బన్నీ-అట్లీ వీఎఫ్ఎక్స్ టీంతో ప్రత్యేకంగా వర్క్ షాపులు కూడా నిర్వహించారు. ఈ సినిమాకు దాదాపు 800 కోట్ల బడ్జెట్ కేటాయించినట్టు టాక్. ఇందులో ఒక్క వీఎఫ్ఎక్స్ పనులకే ?250 కోట్లను ఖర్చు చేయనున్నారు. సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో డిజిటల్ డీ ఏజింగ్ టెక్నాలజీ, హై టెక్ విజువల్స్, డ్యూయల్ షేడ్స్‌లో బన్నీ లుక్ వంటి అంశాలు చర్చనీయాంశమయ్యాయి. 2026లో ఈ సినిమా విడుదల చేయాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌కు జాతీయ స్థాయిలో అంచనాలు ఏర్పడ్డాయి. అయితే ఇంకా కథానాయికపై క్లారిటీ లేదు. సమంత, రష్మిక వంటి పేర్లు చక్కర్లు కొట్టాయి. తర్వాత బాలీవుడ్ నుంచి ఓ స్టార్ హీరోయిన్ ఉండే అవకాశం ఉందంటూ వార్తలు వచ్చాయి. మరి ఆ స్టార్ ఎవరు అన్న అనుమానాలకు తెరదించే విధంగా.. తాజాగా ప్రియాంకా చోప్రా పేరు తెరపైకి వచ్చింది. అయితే ఇందులో ట్విస్ట్ ఏంటంటే.. ప్రియాంకా ఈ సినిమాలో నటించేందుకు నిరాకరించిందట. ఆమెను ఈ సినిమాకు అట్లీ అప్రోచ్ చేయగా, కథలో కొన్ని క్రియేటివ్ డిఫరెన్సుల వల్ల ఆమె ప్రాజెక్ట్ ను రిజెక్ట్ చేసినట్లు టాక్ వస్తోంది.. ప్రియాంకాకు అదే సమయంలో దర్శకధీరుడు రాజమౌళి కూడా 'ఎస్ఎస్ఎంబీ29' సినిమాకు సంబంధించిన కథను చెప్పినట్టు టాక్. అమెజాన్ అడవుల్లో జరుగుతున్న అడ్వెంచర్ నేపథ్యంలో ఉన్న ఈ కథ ఆమెను ఎంతగానో ఆకట్టుకుందట. అల్లు అర్జున్ అట్లీ ప్రాజెక్ట్‌ను వదులుకుని, మహేష్ బాబు-రాజమౌళి సినిమా కోసం ఒప్పుకున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. అధికారికంగా ఈ విషయాలపై ఎలాంటి ధృవీకరణ రాలేదు కానీ, ట్రేడ్ సర్కిల్లో మాత్రం ఇది హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం ప్రియాంకా హాలీవుడ్ ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉంది. అయినా ఆమె ఓ తెలుగు సినిమా కోసం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అంటే చిన్న విషయం కాదు. ఆమె చాలా సినిమాలతో దేశవిదేశాల్లో గుర్తింపు తెచ్చుకుంది. అలాంటి టైంలో రాజమౌళి సినిమాను ఎంచుకోవడం చూస్తే, ఆమె స్క్రిప్ట్ లెవెల్‌పై ఎంత కాన్ఫిడెంట్ గా ఉంటుందో అర్థమవుతోంది.



# సచివాలయ ఉద్యోగల రేషనలైజేషన్

గుంటూరు, ఏప్రిల్ 12,గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల రేషనలైజేషన్ ప్రక్రియ తుదిదశకు చేరుకుంది. కొంత మందిని ఇతర శాఖల్లోకి సర్దుబాటు చేయనున్నారు. దీనిపై సచివాలయ ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. రేషనలైజేషన్ వ్యతిరేకించకపోయినా కొన్ని ప్రతిపాదనలు ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చారు.గత ప్రభుత్వం తీసుకొచ్చిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ప్రక్షాళన దిశగా కూటమి ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి భాస్కర్ కాటంనేని జీవో నెంబర్ 3ను విడుదల చేశారు. అందులో ఉద్యోగుల విభజనపై స్పష్టత ఇచ్చారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధన కోసం.. ఉద్యోగుల విభజన చేస్తున్నట్లు తెలిపారు. ఈ మార్గదర్శకాలను జిల్లా కలెక్టర్లు పాటించాలని సూచించారు.ఫంక్షనరీల రేషనలైజేషన్, జిల్లాల వారీ గ్రామ/వార్డు సచివాలయాల జాబితాలు, జనరల్ పర్పస్ ఫంక్షనరీలను నియమించాల్సిన హోదాల మార్గదర్శకాలకు జత చేశారు. గ్రామ, వార్డు సచివాలయాల డైరెక్టర్ తదనుగుణంగా అవసరమైన చర్య తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 15,004 గ్రామ, వార్డు సచివాలయా (11,162 గ్రామ, 3,842 వార్డు సచివాలయాలు)ల్లో 1,30,694 మంది ఉద్యోగులు ఉన్నారు.

3 రకాలుగా వర్గీకరణ..గ్రామ/వార్డు సచివాలయాలలో పనిచేసే ఫంక్షనరీస్‌ను ప్రభుత్వం మూడు కేటగిరీలు వర్గీకరించింది. సేవలు, పథకాలను సమర్థవంతంగా, రియల్ టైమ్‌లో అందించడం, కార్యక్రమాల అమలు కోసం వర్గీకరణ చేపట్టింది. 1. మల్టీపర్పస్ ఫంక్షనరీస్ (జనరల్ పర్పస్), 2. టెక్నికల్ ఫంక్షనరీస్ (స్పెసిఫిక్ పర్పస్), 3.యాస్పిరేషనల్ సెక్రటరీలుగా విభజించింది.

1.జనరల్ పర్పస్ ఫంక్షనరీస్..

ఎ.గ్రామ సచివాలయం- పంచాయతీ కార్యదర్శి (గ్రేడ్ ఎ-ఎ), డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, గ్రామ మహిళా పోలీస్.

బి.వార్డు సచివాలయం- వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ, వార్డు ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ, వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సెక్రటరీ, వార్డు మహిళా పోలీస్.

2.స్పెసిఫిక్ పర్పస్ ఫంక్షనరీస్..

ఎ. గ్రామ సచివాలయం- వీఆర్‌వో, ఏఎన్ఎం, సర్వే అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్/ హార్టికల్చర్/ సెరికల్చర్ అసిస్టెంట్, వెటర్నరీ/ ఫిషరీష్ అసిస్టెంట్, ఎనర్జీ అసిస్టెంట్.

బి.వార్డు సచివాలయం- వార్డు రెవెన్యూ సెక్రటరీ, వార్డు హెల్త్ సెక్రటరీ, వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీ, వార్డు ఎమినిటీస్ సెక్రటరీ, వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీ, వార్డు ఎనర్జీ సెక్రటరీ.

3.యాస్పిరేషనల్ ఫంక్షనరీస్..

నియమించబడే ఫంక్షనరీల్లో ఒకరిని గ్రామ / వార్డు సచివాలయాలలో యాస్పిరేషనల్ ఫంక్షనరీస్‌గా నియమిస్తారు.

జనాభా ప్రాతిపదికన..2,500 మంది జనాభా ఉన్న సచివాలయాలను ఏ కేటగిరీగా, 2,501 నుంచి 3,500 వరకు జనాభా ఉంటే బీ కేటగిరీగా, 3,501 కంటే ఎక్కువగా జనాభా ఉంటే సీ కేటగిరీగా విభజించారు. ఆ మేరకు సచివాలయ సిబ్బందిని కుదించారు.2,500 మంది జనాభా ఉన్న సచివాలయానికి (ఏ కేటగిరీ) ఆరుగురు (మల్టీపర్పస్ ఫంక్షనరీస్-2, టెక్నికల్ ఫంక్షనరీస్-4), 2,501 నుంచి 3,500 వరకు జనాభా ఉన్న సచివాలయానికి (బీ కేటగిరీ) ఏడుగురు (మల్టీపర్పస్ ఫంక్షనరీస్-3, టెక్నికల్ ఫంక్షనరీస్-4), 3,501 కంటే ఎక్కువగా జనాభా ఉన్న సచివాలయానికి (సీ కేటగిరీ) ఎనిమిది మంది (మల్టీపర్పస్ ఫంక్షనరీస్-4, టెక్నికల్ ఫంక్షనరీస్-4) కేటాయించారు.

1. ఏ కేటగిరీ (2,500 జనాభా వరకు)

ఏ. గ్రామ సచివాలయం- 1. పంచాయతీ కార్యదర్శి లేదా డిజిటల్ అసిస్టెంట్ 2, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లేదా మహిళా పోలీస్.

బి.వార్డు సచివాలయం- 1. వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ లేదా వార్డు ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ. 2. వార్డు వెల్ఫేర్ అండ్ డవలప్‌మెంట్ సెక్రటరీ లేదా మహిళా పోలీస్.

2. బీ కేటగిరీ (2,501 నుంచి 3,500 జనాభా వరకు)

ఏ. గ్రామ సచివాలయం- 1. పంచాయతీ కార్యదర్శి, 2. డిజిటల్ అసిస్టెంట్ 3, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లేదా మహిళా పోలీస్.

బి.వార్డు సచివాలయం- 1. వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ, 2. వార్డు ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ. 3. వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సెక్రటరీ లేదా మహిళా పోలీస్.

3. సీ కేటగిరీ (3,501 కంటే ఎక్కువగా జనాభా)

ఏ. గ్రామ సచివాలయం- 1. పంచాయతీ కార్యదర్శి, 2. డిజిటల్ అసిస్టెంట్ 3, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, 4. మహిళా పోలీస్.

బి.వార్డు సచివాలయం- 1. వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ, 2. వార్డు ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ. 3. వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సెక్రటరీ, 4. మహిళా పోలీస్.

## యూపీఐ చెల్లింపులకు తికమక..

### నిలచిపోయిన సేవలు..అల్లాడిపోయిన జనం

హైదరాబాద్, ఏప్రిల్ 12యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ లో శనివారం టెక్నికల్ ప్రాబ్లం రావడంతో డిజిటల్ పేమెంట్స్ నిలిచిపోయాయి. భారతదేశంలో చాలా మంది వినియోగదారులు డిజిటల్ చెల్లింపులకు వీలుకావడం లేదని రిపోర్ట్ చేస్తున్నారు. పేటీఎం, ఫోన్ పే , గూగుల్ పే డిజిటల్ పేమెంట్ యాప్‌లు పనిచేయడం లేదని వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో యూపీఐ చెల్లింపులలో సాంకేతిక సమస్య తలెత్తినట్లు తెలుస్తోందిమధ్యాహ్నం 12 గంటల సమయానికి సమస్య మరింత పెరిగింది. ఆ సమయంలో ఏకంగా 1200 మంది యూపీఐ చెల్లింపులపై రిపోర్ట్ చేశారు. 66 శాతం యూజర్లకు పేమెంట్ చేసే సమయంలో సమస్య తలెత్తినట్లు పేర్కొన్నారు. మరో 34 శాతం మంది యూజర్లకు ఫండ్ ట్రాన్స్‌ఫర్ కావడం లేదని రిపోర్ట్ చేశారు. ఇటీవల మార్చి నెలాఖరులలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ ఉన్న యూపీఐ వినియోగదారుల టెక్నికల్ ప్రాబ్లమ్ తో పేమెంట్స్ చేయలేకపోయారని తెలిసిందే.షాపింగ్ మాల్స్, బిల్ పేమెంట్స్, మనీ ట్రాన్స్‌ఫర్ ఇలా ఏదైనా సరే.. టెక్నికల్ ప్రాబ్లమ్ కారణంగా యూపీఐ పేమెంట్స్ నిలిచిపోయాయి. దాంతో సోషల్ మీడియాలో నెటిజన్లు విపరీతంగా పోస్టులు పెడుతున్నారు. వీకెండ్ కదా అని షాపింగ్ కు వెళ్లి పేమెంట్స్ అవ్వక, ఇటు జేబులో నగదు లేక ఇబ్బందులు పడుతున్నట్లు యూపీఐ యూజర్లు రిపోర్ట్ చేస్తున్నారు.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పర్యవేక్షణలో పనిచేసే నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రూపొందించిన తక్షణ చెల్లింపు వ్యవస్థను యూపీఐగా చెప్పవచ్చు. దీని ద్వారా ఫోన్ పే, పేటీఎం, గూగుల్ పే లాంటి డిజిటల్ పేమెంట్ యాప్‌ల ద్వారా ఎలాంటి ఛార్జీలు లేకుండా మొబైల్ నెంబర్‌కు, బ్యాంకు ఖాతాలకు క్షణాల్లో నగదు బదిలీ చేయవచ్చు. షాపింగ్ మాల్స్, చిన్న షాపులలో, ఎలాంటి కొనుగోళ్లు చేయాలన్నా యూపీఐ ద్వారా చెల్లింపులు జరుగుతున్నాయి. అయితే యూపీఐ ఎందుకు డౌన్ అయిందనే దానిపై ఇంకా ఎలాంటి సమాచారం లేదు., యూపీఐ ప్లాట్‌ఫాంల నుంచి అధికారిక ప్రకటన కూడా రాలేదు. దాంతో నగదు చెల్లింపుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మనీ ట్రాన్స్‌ఫర్ బదులు నగదు ప్రత్యామ్నాయ చెల్లింపులకు నగదు అందుబాటులో ఉంచుకోవాలని వినియోగదారులకు సూచించారు.

## అన్నాడీఎంకేతో కలిసి బీజేపీ పోటీ

చెన్నై, ఏప్రిల్ 12,తమిళనాడు రాజకీయాలు శరవేగంగా మారిపోతున్నాయి. ఎన్నికలకు ఇంకా ఏడాది సమయం ఉండగానే పూర్తి స్థాయి ఎన్నికల వాతావరణ ఆ రాష్ట్రంలో ఏర్పడింది. అన్నాడీఎంకే మళ్లీ ఎన్డీఏలో చేరింది. గత ఎన్నికల్లో బీజేపీ, అన్నాడీఎంకే కలిసి పోటీ చేశాయి. తర్వాత బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న అన్నామలై దూకుడుగా వెళ్లడంతో అన్నాడీఎంకే దూరం అయింది. ఇప్పుడు మళ్లీ అన్నామలైను తప్పించి అన్నాడీఎంకేను ఎన్డీఏలోకి బీజేపీ ఆహ్వానించింది. . పళనిస్వామితో చర్చల అనంతరం అమిత్ షా పొత్తు విషయాన్ని ప్రకటించారు. తమ కూటమి సీఎం అభ్యర్థిగా పళని స్వామి ఉంటారని తెలిపారు. పొత్తులకు ఎలాంటి షరతులు లేవన్నారు. ఈ పొత్తుకు ముందు తెలంగాణ బీజేపీ అధ్యక్షునిగా నైనార్ నాగేంద్ర అనే నేతను ఎంపిక చేసినట్లుగా అమిత్ షా ట్వీట్ చేశారు. నైనార్ నాగేంద్రన్ ఒక్కరే నామినేషన్ వేశారని ఆయననే తమిళనాడు అధ్యక్షుడిగా నియమించబోతున్నట్లుగా చెప్పారు. ఈ నైనార్ నాగేంద్రన్ అన్నాడీఎంకే పార్టీకి చెందిన సీనియర్ నేత. జయలలిత అన్నాడీఎంకేలో ఉన్నప్పుడు ఆమెకు నమ్మకస్తురాలిగా కీలక నేతగా ఉన్నారు. తిరునల్వేలిలో బలమైన నేతగా ఎదిగారు. 2001-2006 మధ్య జయలలిత, ఓ. పన్నీర్ సెల్వం నేతృత్వంలోని ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేశారు. జయలలిత మరణం తర్వాత బీజేపీలో చేరారు. వెంటనే బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా తిరునెల్వేలి నుండి అన్నాడీఎంకే మద్దతుతో గెలిచారు. ప్రస్తుతం బీజేపీ శాసనసభ్యుల నాయకుడిగా ఉన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులు ఉండాలంటే అన్నామలై బీజేపీ అధ్యక్షుడిగా ఉంటే సాధ్యం కాదని అన్నాడీఎంకే చీఫ్ పళనిస్వామి స్పష్టం చేయడంతో హడావుడికి ఆయనను తప్పించింది బీజేపీ హైకమాండ్. అన్నాడీఎంకే, విజయ్ టీవీకే పార్టీల మధ్య పొత్తును పొలిటికల్ స్ట్రాటజిస్ట్ ప్రశాంత్ కిషోర్ ప్రతిపాదించినట్లుగా ప్రచారం జరిగింది. అయితే పళనిస్వామికి సీఎం పోస్టు ఇవ్వాలన్న ప్రతిపాదన రావడంతో విజయ్ ఆసక్తి చూపలేదు. అదే సమయంలో బీజేపీ మళ్లీ అన్నాడీఎంకేను తమ కూటమిలోకి తెచ్చుకునేందుకు ప్రయత్నించింది. అన్నామలై మాత్రమే అడ్డమని పళని స్వామి చెప్పడంతో ఆ మేరకు ఆయనను తప్పించి మాజీ అన్నాడీఎంకే నేతకు చాన్సిచ్చి.. పొత్తులు ప్రకటించారు. దీంతో వచ్చే ఎన్నికల్లో తమిళనాడులో మూడు కూటముల పోరాటం ఖాయంగా కనిపిస్తోంది.

## సోనియా, రాహుల్‌కు ఈడీ నోటీసులు.. భారీగా ఆస్తుల స్వాధీనం

న్యూఢిల్లీ: నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా జప్తు చేసిన రూ.661 కోట్ల విలువైన స్థిరాస్తులను స్వాధీనం చేసుకునేందుకు తాజాగా ఈడీనోటీసులు జారీ చేసింది. ఈ విషయాన్ని ఈడీనే ప్రకటించింది.ఈ మేరకు ఢిల్లీ, ముంబై, లక్నోల్లోని ఆస్తులపై నోటీసులు అతికించినట్లు ఈడీ తన ప్రకటనలో పేర్కొంది. సంబంధిత ఆస్తులను ఖాళీ చేయాల ని, లేదా వాటికి వచ్చే అద్దెలను బదిలీ చేయాలని ఆ ప్రకటనలో ఆదేశిం చింది. పీఎంఎల్ఏ చట్టం కింద ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏఐఎ) ప్రచురణకర్తగా ఉంది. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ సహా కొందరు పార్టీ నేతలు ప్రమోటర్లుగా ఉన్న 'యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్' ఏఐఎ కు యాజమాన్య సంస్థ.కాంగ్రెస్‌కు ఏజేఎల్ బకాయిపడ్డ రూ.90 కోట్లను వసూలు చేసుకునే విషయంలో 'యంగ్ ఇండియన్'లో ఆర్థిక అవకతవకలు జరిగాయని ఆరోపణలున్నాయి.


## మే 12 నుంచి ఇంటర్ అడ్వాన్స్

విజయవాడ, ఏప్రిల్ 12,అడ్వాన్సడ్ సప్లిమెంటరీ పరీక్షలపై స్పష్టత ఇచ్చింది. ఏపీ ఇంటర్ అడ్వాన్సడ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 12వ తేదీ నుంచి మే 20వ తేదీ వరకు రెండు సెషన్లలో జరుగుతాయని ఇంటర్ బోర్డు తెలిపింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు అలాగే.. మధ్యాహ్నం 02:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ఎగ్జామ్స్ నిర్వహిస్తారు.ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల కోసం విద్యార్థులు.. పరీక్ష ఫీజును ఈ నెల 15 నుంచి 22 వరకు చెల్లించవచ్చు.. చెల్లించాలి. ఈ క్రమంలో 12 నుంచి 20 వరకు సప్లిమెంటరీ ఎగ్జామ్స్ జరగనున్నాయి. ఇంటర్ అడ్వాన్సడ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 12వ తేదీ నుంచి మే 20వ తేదీ వరకు రెండు సెషన్లలో పరీక్షలు జరగనుండగా .. ప్రాక్టికల్ ఎగ్జామ్స్ మే 28 నుంచి జూన్ 1 వరకు జరుగుతాయి.రీకౌంటింగ్, రీ-వెరిఫికేషన్ కోసం..రీకౌంటింగ్, రీ-వెరిఫికేషన్ ఫీజు (ఎఖఇ మార్చి 2025): ఏప్రిల్ 13, 2025 నుంచి ఏప్రిల్ 22, 2025 వరకుగా అధికారులు తెలిపారు.నిరాశ చెందొద్దు.. నారా లోకేష్‌పరీక్షా ఫలితాల విడుదల అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. పరీక్షల్లో ఫెయిల్ అయిన వారు నిరాశ చెందవద్దని, వచ్చే నెలలో నిర్వహించనున్న సప్లిమెంటరీ పరీక్షలకు ప్రిపేర్ అవ్వాలని సూచించారు. ధైర్యంగా ఉండాలని, స్కోర్ చేయడానికి మళ్లీ ప్రిపేర్ అయి మంచి మార్కులతో పాస్ కావాలని ఆకాంక్షించారు.ఫస్ట్ క్రిష్ణా, లాస్ట్ అనకాపల్లిఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండియర్ వార్షిక పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి.. ఇంటర్ ఫలితాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. పరీక్షలు రాసిన విద్యార్థులు ఈ కింది టీవీ9 తెలుగు వెబ్‌సైట్ లింకు ద్వారా డైరెక్టుగా ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. అయితే.. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 10.5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలు రాశారు.. పరీక్షా ఫలితాలను విడుదల చేసిన విద్యా శాఖామంత్రి లోకేష్ .. ఈ సంవత్సరం ఇంటర్ ఫలితాలు గత దశాబ్దంలో అత్యధిక పాస్ శాతంతో వెలువడడం గర్వంగా ఉందన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం 70శాతం మంది ఉత్తీర్ణత.. ఇంటర్ ద్వితీయ సంవత్సరం 83శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాల్లో కృష్ణా జిల్లా 93 శాతంతో మొదటి స్థానంలో ఉండగా.. 73 శాతంతో చివరి స్థానంలో అల్లూరి, అనకాపల్లి జిల్లాలు నిలిచాయి..ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల్లో గణనీయమైన వృద్ధి కనిపించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 2వ సంవత్సరం పాస్ శాతం 69% కి చేరింది.. ఇది గత 10 ఏళ్లలో అత్యధికం. మొదటి సంవత్సరం పాస్ శాతం 47%గా ఉంది.. ఇది గత దశాబ్దంలో రెండవ అత్యధిక శాతం.ఈ విజయం విద్యార్థులు, జూనియర్ లెక్చరర్లు, ప్రతీ ఒక్కరి కృషికి ఉదాహరణ అని లోకేష్ పేర్కొన్నారు. ఈసారి విజయాన్ని సాధించలేకపోయిన విద్యార్థులు నిరాశ చెందొద్దని.. మరింత కృషి చేసి, మరింత బలంగా తిరిగివచ్చేలా ప్రయత్నించండి.. అని సూచించారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు కలగాలని కోరుకుంటున్నాను. మీరు నిరంతరం నేర్చుకుంటూ, ఎదుగుతూ, విజయాలను సాధిస్తూ ఉండాలని ఆకాంక్షిస్తున్నాను.. అని లోకేష్ పేర్కొన్నారు.కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 26 జిల్లాల్లో మొత్తం 1535 కేంద్రాల్లో జరిగాయి.. దాదాపు 10,58,892 మంది విద్యార్థులు మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు జరిగిన పరీక్షలకు హాజరయ్యాయి.. పరీక్షలు పూర్తైన కేవలం 20 రోజుల్లోనే మూల్యాంకనం ప్రక్రియ పూర్తి చేసిన ఇంటర్ బోర్డు.. గతేడాది మాదిరిగానే ఈ సారి కూడా సరిగ్గా ఏప్రిల్ 12వ తేదీన ఫలితాలను విడుదల చేసింది.

## బీసీల రిజర్వేషన్ పితామహుడు బిపి మండల్

### -నేడు ఆయన వర్ధంతి

వెనుకబడిన వర్గాల నుండి ఒక చదుకున్న వ్యక్తి తను వచ్చిన సమాజం అభివృద్ధి గురించి నిస్వార్థంగా , నిబద్ధతతో పని చేస్తే ఎలాంటి మార్పు ఉంటుందో ఉదాహరణే బీపీ. మండల్ జీవితం. బిందేశ్వరి ప్రసాద్ మండల్ భారతదేశ పార్లమెంటు సభ్యుడు, మాజీ బీహార్ ముఖ్యమంత్రి ,సంఘ సంస్కర్త. అతను రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్ (మండల్ కమిషన్ గా సుపరిచితం) కు చైర్మన్ గా వ్యవహరించాడు. అతను ఉత్తర బీహార్ లోణి సహర్సా లో అత్యంత ధనుకులైన యాదవ్ జమిందారీ (భూస్వాములు) కుటుంబం లో జన్మించాడు. కమిషన్ భారతదేశంలోని ప్రజలలో ఒక భాగాన్ని "అదర్ బేక్ వర్డ్ క్లాసెస్"(ఓబీసీ) (ఇతర వెనుకబడిన కులాలు) గా నివేదిక ప్రకారం నివేదించింది. భారతీయ రాజకీయాల్లో తక్కువగా ఉన్న, బలహీన వర్గాల కోసం పాలసీపై తీవ్రమైన చర్చ ప్రారంభమైంది. బి.పి. మండల్ ( బిందేశ్వరి ప్రసాద్ మండల్ ) బీహార్ లోని బనారస్ లోని ఒక యాదవ్ కుటుంబంలో 1918 ఆగస్టు 25న జన్మించాడు.. మాధేపురా జిల్లాలోని మోరో గ్రామంలో పెరిగాడు. మండేపురంలో మండల్ తన ప్రాథమిక విద్యని , దర్భాంగాలో ఉన్నత పాఠశాల విద్యని పూర్తి చేసాడు. 1930 లలో పాట్నా కాలేజీలో ఇంటర్మీడియేట్ పూర్తి చేసిండు. ఆ తరువాత పై చదువులకై అతను ప్రెసిడెన్సీ కళాశాల కలకత్తాలో చేరిండు. దురదృష్టవశాత్తు, ఇంట్లో కొన్ని అనివార్యమైన పరిస్థితుల కారణంగా, అతను తన చదువుని విడిచిపెట్టవలసి వచ్చింది.మండల్ తన 23 వయేటా జిల్లా కౌన్సిల్ కి ఎన్నికయ్యాడు. 1945-51 మధ్య కాలములో మాధేపుర డివిజన్ లో జీతం తీసుకోకుండానే జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ గా పని చేసాడు. అతని రాజకీయ జీవితం భారత జాతీయ కాంగ్రెస్ తో మొదలైంది. 1952 లో మొదటిసారి బీహార్ అసెంబ్లీకి శాసనసభ్యునిగా ఎన్నికయ్యాడు. అధికార పక్షములో ఉండి బీహార్ లోని బలహీనవర్గ కుర్మీలపై అగ్రవర్ణ రాజుపుత్రులు దాడి చేయడాన్ని నిరసించాడు. 1965 లో తన నియోజకవర్గంలో భాగంగా ఉన్న గ్రామమైన పామాలో మైనారిటీలు, దళితులపై పోలీసులు చేస్తున్న అత్యాచారాలపై మాట్లాడాలని కోరుకున్నప్పుడు అధికార పక్షములో ఉండి ఈ అంశంపై మాట్లాడకూడదని ముఖ్యమంత్రి ఆదేశిస్తే తన మనస్సాక్షిని చంపుకోలేక తను నమ్మిన విలువల కోసం ప్రతిపక్ష పాత్ర నిర్వహించడానికి సిద్ధమై సంయుక్త సోషలిస్ట్ పార్టీ (ఎస్.ఎస్.పి) లో చేరాడు. ఎస్.ఎస్.పి రాష్ట్ర పార్లమెంటరీ బోర్డు ఛైర్మన్ గా నియమించబడ్డాడు.1967 లో జరిగిన ఎన్నికలలో ఎస్.ఎస్.పి అభ్యర్థుల ఎంపికపై ఆయన చేసిన కృషి, ఆయన ప్రచారం వల్ల 1962 లో కేవలం 7 సీట్లు కల ఆ పార్టీకి 1967 లో 69 సీట్లు వచ్చాయి. బీహార్లో మొట్టమొదటి కాంగ్రెస్ యేతర ప్రభుత్వం ఏర్పడింది. అతను పార్లమెంటు సభ్యుడు అయినప్పటికీ మంత్రివర్గంలో చేర్చారు. ఆరోగ్య శాఖ మంత్రిగా పని చేసాడు. కానీ పార్టీలో, ప్రభుత్వములో కొన్ని విబేధాలు రావడముతో కాంగ్రెస్ పార్టీ బయటి నుండి మద్దతు ఇవ్వడంతో 1968 ఫిబ్రవరి 1న అతను బీహార్ రాష్ట్ర రెండవ బీసీ ముఖ్యమంత్రిగా పదవీ భాద్యతలు స్వీకరించాడు. కాంగ్రెస్ పార్టీ మద్దతు తీసుకుంటూనే రాజీ పడకుండా రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతల అవినీతిపై



అయ్యర్ కమిషన్ వేసి విచారణ చేయించాడు. ఆ కమిషన్ నివేదికను బయలుపరచకుండా అప్పటి ప్రధాని ఇందిరాగాంధి స్వయంగా ఒత్తిడి తీసుకవచ్చింది. ప్రధానితో అతను మాట్లాడడానికి నిరాకరించడముతో ప్రభుత్వముపై అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గడంతో 30 రోజులకే మండల్ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. అతను తరచూ తన మంత్రులకు, "ఓట్లను సంపాదించడానికి కులపరమైన విజ్ఞప్తి సహించవచ్చు కానీ ప్రభుత్వాల నిర్ణయాలల్లో ఏ కులతత్వాన్ని సహించవద్దు" అని చెప్పే మండల్ తన ప్రభుత్వములో పరిపాలనలో ఎక్కడ కులతత్వాన్ని ప్రదర్శించకుండా పాలించాడు.

## ప్రవీణ్ ది యాక్సిడెంటే

### కుండబద్దలు కొట్టిన ఐజీ

రాజమండ్రి ఏప్రిల్ 12 తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పాస్టర్ పగడాల ప్రవీణ్ అనుమానాస్పద మరణంపై మిస్టరీ వీడింది. ప్రమాదం వల్లే చనిపోయాడని తేల్చారు పోలీసులు. హైదరాబాద్ నుంచి రాజమండ్రి వరకు ప్రవీణ్ ప్రయాణించిన మార్గాల్లోని సీసీటీవీ ఫుటేజీని సేకరించారు. ఆయన ఎక్కడెక్కడ ఆగారు..? ఏమేం కొన్నారన్న వివరాలు సేకరించారు. యూపీఐ పేమెంట్స్, వాహనదారులు, పెట్రోల్ బంకు సిబ్బంది, టెక్నికల్ అనాలసిస్ తర్వాత కన్‌క్లూజన్‌కు వచ్చారు.సాక్షుల విచారణ, టెక్నికల్ ఎవిడెన్స్, పోస్టుమార్టం రిపోర్ట్ తర్వాత.. ప్రమాదంలో చనిపోయినట్లు తేల్చామన్నారు ఐజీ. ప్రవీణ్‌ది హత్య అంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేశారన్నారు ఐజీ. హత్యకు గురైనట్లు ఆధారాలు లేవన్నారు ప్రవీణ్ కాల్ లిస్ట్ మొత్తం తీశామన్నారు.ప్రవీణ్ దారి మధ్యలో వైన్ షాపు దగ్గర ఆగారు. అక్కడ చేసిన నగదు లావాదేవీల వివరాలు సేకరించామని ఐజీ పేర్కొన్నారు. దారి మధ్యలో మూడు సార్లు ప్రవీణ్ పడిపోయారని తెలిపారు. ప్రవీణ్ డ్రంక్ అండ్ డ్రైవ్ స్టేజ్‌లో వాహనం నడిపారని తేల్చి చెప్పారు. లిక్కర్ షాపులో పేమెంట్స్‌కు సంబంధించి టైం మ్యాచ్ అయిందని వెల్లడించారు. ప్రమాదం జరగడానికి ముందు ప్రవీణ్ వాహనం వెనుక కారు దూరంగానే ఉందని.. సీసీ ఫుటేజ్‌పై అఈూఓ రిపోర్టు తీసుకున్నామని ఐజీ పేర్కొన్నారు. ప్రమాదం జరగడానికి రోడ్డుపైన ఉన్న కంకర రాళ్లు కూడా కారణం అని తెలిపారు. ప్రమాదం జరిగినప్పుడు బండి వేగం 70 కిలోమీటర్ల వేగంతో ఉన్నట్టు ఫోరెనిక్స్ రిపోర్టు ఆధారంగా తేలిందని ఐజీ వెల్లడించారు.ఆల్కాహాల్‌తో డ్రైవింగ్ చేస్తూ.. యాక్సిండెంట్‌లో చనిపోయారని రిపోర్టులు చెబుతున్నాయని ఐజీ తెలిపారు. రోడ్డు మీద పడినప్పుడూ వేగంగా వెళ్లి ఒక బలమైన ఆబ్జెక్టును ఢీ కొట్టి, ఎగిరిపడి స్పాట్ లోనే చనిపోయారు. బాగా ఎండ, కంటిన్యూ జర్నీ చేయడం కూడా ఒక కారణం కావచ్చని ఐజీ చెప్పారు. మొదట ప్రమాదం జరిగినప్పుడే ఆగిపోకుండా ముందుకెళ్లారని తెలిపారు. ప్రవీణ్ బయలు దేరినప్పటి నుంచి ప్రమాదం జరిగే వరకు అన్నీ సీసీ పుటేజ్‌లు సేకరించామని ఐజీ పేర్కొన్నారు. పాస్టర్ ప్రవీణ్ బైబిల్ కాలేజ్ కోసం రాజమండ్రి వచ్చారు. మర్డర్, అనుమానాస్పద మృతి అంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. ప్రవీణ్ రాక గురించి ముగ్గురికి మాత్రమే తెలుసని ఐజీ పేర్కొన్నారు. ప్రవీణ్ మృతిపై ఆరోపణలు చేస్తున్న ఎవరూ.. పదిరోజులు టైమ్ ఇచ్చినా తమకు ఆధారాలు ఇవ్వలేదని తెలిపారు. మూడు నెలలుగా ఎవరెవరితో మాట్లాడారన్నది గుర్తించి వారందరినీ విచారించినట్లు చెప్పారు. హైదరాబాద్ నుంచి రాజమండ్రి వెళ్లే సమయంలో ఆరుగురితో మాత్రమే మాట్లాడారని, వారిని ప్రశ్నించినట్లు తెలిపారు. ఇటు సోషల్ మీడియాలో అనుమానాలు వ్యక్తం చేసిన వారందరికీ ఆధారాలు ఇవ్వాలని సమయం ఇచ్చినా, ఇవ్వలేదన్నారు.

## 6 వేల మందిని రికార్డుల్లో చంపేసిన ట్రంప్ సర్కార్

వాషింగ్టన్ : అమెరికాలో నివసిస్తున్న ఆరు వేల మంది వలసదారులను ట్రంప్ ప్రభుత్వం రికార్డుల్లో చంపేసింది. వారంతా జీవించి ఉన్నప్పటికీ అధికారులు మాత్రం రికార్డుల్లో మరణించినట్లు అప్‌డేట్ చేశారు. దీనితో వారి సోషల్ సెక్యూరిటీ నంబర్ ఆటోమేటిక్‌గా రద్దు అవుతుంది. అమెరికాలో సోషల్ సెక్యూరిటీ నంబర్ తప్పనిసరి. అమెరికా పౌరులతో పాటు తాత్కాలికంగా ఆశ్రయం కోసం వచ్చినవారికీ ప్రభుత్వం ఈ నంబర్ కేటాయిస్తుంది. ఈ సోషల్ సెక్యూరిటీ నంబర్ లేదంటే వారి జీవించి ఉన్నా కూడా మరణించినట్లుగానే పరిగణిస్తారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రయోజనాలూ పొందే అవకాశం వారికి ఉండదు. అంతే కాదు, ఉద్యోగం కానీ, ఏదైనా చిన్నపాటి పని కానీ చేసుకునే వీలు ఉండదు. వలసదారులు తమంతట తామే అమెరికాను విడిచి వెళ్లిపోయేలా చేసేందుకు అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.పొమ్మనలేక పొగ బెట్టినట్లు అనేది తెలుగు సామెత. కానీ, ట్రంప్ సర్కార్ మాత్రం పొమ్మనే పొగ పెట్టినట్లు ఇలా రికార్డుల్లో వలసదారులను చంపేసింది. బైడెన్ సర్కార్ అమలు చేసిన పలు కార్యక్రమాల ద్వారా సుమారు 90 వేల మంది వలసదారులు అమెరికాలో అడుగు పెట్టారని అధికారులు తెలియజేశారు. వారందరూ తాత్కాలిక ఆశ్రయం కోరి వచ్చినవారేనని అధికారులు తెలిపారు.

# నిద్రావస్థలో ఉన్న టీటీడీ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి



తిరుమలలో టీటీడీ విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది నిద్రవస్థలో ఉన్నారని అందుకే కొందరు భక్తులు పాదరక్షలతో శ్రీవారి మహా ద్వారం వరకు

**టీటీడీ ఛైర్మన్, ఈఓ క్షమాపణలు చెప్పాలి**
**తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు**
**గౌడపేరు చిట్టిబాబు డిమాండ్**

రాగలిగారని తక్షణం ఇందుకు కారణమైన సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు డిమాండ్ చేశారు. శనివారం ముగ్గురు భక్తులు పాదరక్షలతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుంచి ఆలయ మహాద్వారం వరకు మూడు సెక్యూరిటీ పాయింట్లు దాటుకుని పాదరక్షలతో వస్తున్నా గుర్తించకపోవడం దారుణ వైఫల్యం అని మండిపడ్డారు. ఖద్దరు చొక్కాలతో కాస్త క్లాస్ గా కనిపిస్తే వారి వైపు కన్నెత్తి కూడా సిబ్బంది చూడటం లేదని స్పష్టంగా అర్థమవుతోందన్నారు. పాదరక్షలతో వచ్చిన భక్తులకు వారుచేసిన తప్పు తెలిసేలా తిరిగి వెనక్కి పంపించకుండా వారి పాదరక్షలు ఆలయ మహాద్వారం ముందు పెట్టించి వారిని ఆలయంలోకి పంపించి మరో తప్పు చేశారన్నారు. తప్పు చేసిన భక్తులు దర్శనం చేసుకుని వెలుపలికి వచ్చేంతవరకు వారి పాదరక్షలు ఆలయం మహాద్వారం వద్ద ఉంచి సిబ్బంది మరో తప్పు చేశారన్నారు. ఇప్పటికే విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బంది నిర్లక్ష్యం, నిద్రా వస్థ కారణంగా ఆలయ పవిత్రతకు భంగం కలుగుతోందని భక్తులు ఆవేదన చెందుతున్నారని ఆయన విమర్శించారు. తప్పులు మీద తప్పులు జరుగుతున్నా వీటిని చూసి చూడనట్లుగా వదిలివేయడం టిటిడి అధికారులకు కూడా పరిపాటిగా మారుతోందన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పాదరక్షలతో వచ్చిన భక్తులకు జరిమానాలు విధించాలని, వీరిని గుర్తించని సెక్యూరిటీ సిబ్బందిపై కూడా శాఖావరమైన చర్యలు తీసుకోవాలని తక్షణం వారిని అక్కడ నుంచి మరోచోటికి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. దీనికి బాధ్యత వహిస్తూ టీటీడీ ఈవో, చైర్మన్ శ్రీవారి భక్తులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## అణగారిన వర్గాల కోసం జీవితం అర్పించిన మహనీయుడు జ్యోతిరావ్ పూలే




ఈరోజు 11-04-2025 వ తేది మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పి.తిక్కా రెడ్డి గారి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు ఆధ్వర్యంలో జ్యోతి రావు పూలే 198 సంవత్సరం జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగినది ఈ కార్యక్రమమునకు గౌరవ పెద్దలు కూడా చైర్మన్ శ్రీ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకేపోగు ప్రభాకర్ గార్లు ముఖ్యులుగా పాల్గొన్నారు. జ్యోతిరావు పూలే ఆయన త్యాగాలను సమాజానికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ సామాన్యుడిగా మొదలై సామాజిక ఉద్యమ పోరాటంగా ఎదిగిన పూలె జీవితం అందరికీ ఆదర్శనీయం సామాజిక కార్యకర్తగా వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలె భావితరాలకు సైతం మార్గదర్శకుడు, సమాజంలో వివక్షకు తావు లేకుండా సమానత్వం ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడు పూలె వెనుకబడిన వర్గాలు దళిత జనోద్ధరణకు ఎంచుకున్న బాట అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సు కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుంది మహాత్మ జ్యోతిరావు పూలె స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడిన వెంటనే నాగార్జున యూనివర్సిటీ నందు మహాత్మ జ్యోతిరావు పూలె లైబ్రరీని ఏర్పాటు చేయడం జరిగింది, రాష్ట్ర తెలుగుదేశం ప్రభుత్వం మహిళల సాధికారతకు సరికొత్త పథకాలు ప్రవేశపెట్టడం జరిగింది మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లను ఇస్తున్నాం పూలే జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అ ఓ శ్రీ చంద్రబాబు నాయుడు గారు అధికారికంగా జరగవలెనని తెలియజేసినందుకు రాష్ట్ర బీసీలు అందరూ ధన్యవాదములు తెలియజేయడం అయినది. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు మాధవస్వామి బెస్త సుభాష్ చంద్రబోస్ విజయలక్ష్మి నరసింహనాయుడు డివిచంద్ర తడకనపల్లె ఈశ్వరయ్య నంద్యాల నాగేంద్ర ధరూర్ జేమ్స్ బెత్తం కృష్ణుడు శేషారెడ్డి బజారన్న లాయర్ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ సాంస్కృతి కి,విభాగం జిల్లా అధ్యక్షుడు, పిహనుమంతరావు చౌదరి, బాలేశ్వర్ రెడ్డి శివశంకర్ కటారి శీను వెంకటేశులు మొదలగు వారు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలి

**పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి.**

కమాన్ పూర్ పెద్దపల్లి జిల్లాలో ఇసుక లారీలు ఢీకొని రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి అని పెద్దపెల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో గాంచలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి పర్యటించారు. మొదటిసారిగా పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు రావడంతో కోదాడ సతీష్ మత్స్యగిరి రాము మట్ట శంకర్ జంగేపల్లి అజయ్ తదితరులు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన బైక్ ర్యాలీ నిర్వహించి అంగన్వాడి సెంటర్ ను మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి వార్డు సభ్యుల నుండి ఎంపీ వరకు పోటీ చేసి గెలుపొందుతామని అన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఎనిమిది స్థానాలను తెలంగాణలో బిజెపి గెలుపొందిందని అలాగే ఎమ్మెల్యేగా 8 స్థానాలు గెలుపొందడం జరిగిందని స్పష్టం చేశారు. ఇప్పటివరకు కాంగ్రెస్ తెలుగుదేశం బి ఆర్ ఎస్ పార్టీలు తెలంగాణలో పాలించాయని యువతకు కానీ ప్రజలకు కానీ ఏమి లాభం చేరకూరలేదని బిజెపికి ఒక్క అవకాశం ఇస్తే తెలంగాణలో నిరుద్యోగ సమస్య తోపాటు ప్రతి సమస్యను తీర్చడం జరుగుతుందని స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాలో ఇసుక మరియు నల్ల మట్టి అక్రమ రవాణా జరిగిన పట్టించుకునే నాథుడు కరువాయాడని అన్నారు.

## ఘనంగా కస్తూర్బా గాంధీ జన్మదిన వేడుకలు పి చంగల్ రాయులు.

తిరుపతి. 11/04/2025స్థానిక గాంధీ రోడ్డు లోని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ డాక్టర్ పి.సి. రాయులు గారి ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ గారి 156వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి నగర డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ గారు టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి మబ్బు దేవ నారాయణ రెడ్డి గారు బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు గారు మరియు బిజెపి నాయకులు హాజరైనారు ఈ సందర్భంగా మొదట అతిథులసే కస్తూర్బా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం అతిథులచే కేక్ కట్ చేసి అనంతరం వేయి మందికి అన్నదానము మరియు వస్త్ర దానము చేయడం జరిగినది ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పి.సి.రాయులు గారు మాట్లాడుతూ ప్రతి ఏటా క్రమం తప్పకుండా కస్తూర్బా గాంధీ గారి జయంతి వేడుకలు ఘనంగా జరుపుతున్నామని కస్తూర్బా గాంధీ గారు దక్షిణాఫ్రికాలో గాంధీతో కలిసి భారతీయుల హక్కుల కోసం పోరాడిన గొప్ప మహిళ అని 1942లో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నా రని అనేక సామాజిక ఉద్యమాలలో పాల్గొన్నారు ఆమె త్యాగం ధైర్యం సేవ మూర్తిగా చరిత్ర లో నిలిచిపోయారని తెలియజేస్తూ అలాగే ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరములుగా అనేక సేవా కార్యక్రమాలు ముఖ్యంగా మహిళలకు అనేక కార్యక్రమా లు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.నగర మేయర్ ఆర్ .సి. మునికృష్ణ గారు మాట్లాడుతూ డాక్టర్ పి .సి .రాయులు గారి నిరంతర సేవా కార్యక్రమాలను కొనియాడుతూ ఈ సందర్భంగా ఈరోజు కస్తూర్బా గాంధీ జయంతి పురస్కరించుకొని పేద మహిళలకు అన్నదానము వస్త్రధానము చేయడము ఆయన గొప్ప మనసుకు తార్కానమని తెలియజేశారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ యొక్క సేవలను కొనియాడుతూ అలాగే ట్రస్ట్ చైర్మన్ పి. సి. రాయులు గారి యొక్క సేవా కార్యక్రమాలను కొనియాడారు.బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు గారు మాట్లాడుతూ డాక్టర్ పి .సి .రాయులు గారు మన ప్రాంత వ్యక్తి అయినందుకు చాలా గర్వంగా ఉందని గత 20 సంవత్సరములుగా ట్రస్టు ద్వారా పేద బడుగు బలహీన వర్గాలకు ముఖ్యంగా మహిళలకు నిరంతర సేవా కార్యక్రమాలు చేస్తూ ఈరోజు కస్తూర్బా గాంధీ జయంతి సందర్భంగా వెయ్యి మందికి పేదలకు అన్నదానము వస్త్ర దానము చేయడము చాలా గొప్ప విషయమని ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు నాకు చాలా ఆనందంగా ఉందని తెలియజేశారుయొక్క కార్యక్రమమునకు తెలుగుదేశం, బిజెపి స్థానిక నాయకులు మరియు బండి మధుసూదన్ రెడ్డి, ఉదయగిరి కృష్ణమూర్తి, ఉమాపతి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో గురుకుల కాలేజ్ టాపర్ గా సయ్యద్ బుష్రాబి

**తల్లితండ్రుల కలలను నిజం చేయడమే నా ఆశయం.**

**విద్యార్థిని సయ్యద్ బుష్రా బీ**

తుగ్గలి: ఆంధ్రప్రదేశ్ నందు ఇంటర్మీడియట్ బోర్డులో వెలువడిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో తుగ్గలి మండలం పరిధిలోని కడమకుంట్ల పంచాయతీలోని హుసేనాపురం గ్రామానికి చెందిన సయ్యద్ ఫాతిమా, సయ్యద్ సుల్తాన్ దంపతుల పుత్రిక అయినటువంటి సయ్యద్ బుష్రా బీ డోన్ పట్టణంలోని స్థానికంగా ఉన్న మహాత్మా జ్యోతిభాపూలే గురుకుల కళాశాలలో చదువుతున్న విద్యార్థిని సయ్యద్ బుష్రా బీ 470 మార్కులకు గాను 455 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచింది. కళాశాలకు మంచి గుర్తింపు తెచ్చినందుకు కళాశాల సిబ్బంది విద్యార్థిని సయ్యద్ బుష్రా బీ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా విద్యార్థిని తల్లిదండ్రులు సయ్యద్ ఫాతిమా,సయ్యద్ సుల్తాన్ లు కూతురు సయ్యద్ బుష్రా బీ కు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు సయ్యద్ ఫాతిమా,సయ్యద్ సుల్తాన్ లు మాట్లాడుతూ తన కూతురు సయ్యద్ బుష్రా బీ తాను చదువుతున్న కళాశాలలో వారి గురువులు బోధించిన చదువు పట్ల అహర్నిశలు శ్రమించి కష్టపడి చదివి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షల ఫలితాలలో 455 మార్కులతో కాలేజ్ టాపర్ గా రావడం సంతోషకరమని,తన కూతురు ఇదే విధంగా కష్టపడి చదివి వచ్చే విద్యా సంవత్సరంలో ఇంతకంటే మంచి మార్కులు సాధించి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు అభినందిస్తూ తన కూతురు చదువు కోసం ఆమె మంచి భవిష్యత్ కోసం మంచి మంచి చదువులు చదివించి ఆమెను ఉన్నత స్థానంలో చేర్చే భాధ్యత తల్లిదండ్రులమైన మాకు ఎల్లపుడూ ఉంటుందని తెలియజేశారు.అదేవిధంగా విద్యార్థిని సయ్యద్ బుష్రా బీ మాట్లాడుతూ తల్లితండ్రులకు,పాఠాలు బోధించిన మా కళాశాల సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ, నా జీవిత గమనంలో నన్ను కన్న నా తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం నేను అహర్నిశలు కష్టపడి చదువుతున్నాను. నా ఆశయం నా తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేయడమే నా లక్ష్యమని, ఎట్టి పరిస్థితుల్లోనూ నా ఆశయ సాధన కోసం నిర్విరామంగా శ్రమిస్తూ నిరంతర అలుపెరగని విద్యార్థినిగా ముందుకు సాగుతానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ బుష్రా బీ తల్లిదండ్రులు సయ్యద్ ఫాతిమా, సయ్యద్ సుల్తాన్,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిలో గిరి ప్రదక్షిణ

విజయవాడ,చైత్ర పౌర్ణమి సందర్భంగా శనివారం ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ భక్తి ప్రపత్తులతో జరిగింది. ఇంద్రకీలాద్రి చుట్టూ గిరి ప్రదక్షిణ చేయడం వలన కోరిన కోరికలు తీరుతాయని ప్రతీతి. పౌర్ణమి రోజున సకల దేవతలు కొలువైన ఇంద్రకీలాద్రిగిరి ప్రదక్షిణ చేయడం మరింత శ్రేష్టం.ఈరోజు ఉదయం చైత్ర పౌర్ణమి సందర్భంగా ఘాట్ రోడ్డు ఎంట్రెన్స్ వద్ద గల శ్రీ కామధేను అమ్మవారి సన్నిధి నుండి ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ వైభవముగా ప్రారంభం అయింది.ఆలయ అర్చకులు, అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి కార్యక్రమం ను ప్రారంభించారు. తప్పెట్లు, మహిళల కోలాట నృత్యములు,భజన బృందాల సంకీర్తనలతో పాటు వివిధ కళా బృందాల కళా ప్రదర్శనలు, మంగళవాయిద్యముల, వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ గిరి ప్రదక్షిణ కార్యక్రమం వైభవం గా సాగింది.ఘాట్ రోడ్ అమ్మవారి గుడి,కుమ్మరి పాలెం సెంటర్, విద్యాధరపురం, పాల ప్యాక్టరీ, చిట్టినగర్, కొత్త పేట, బ్రాహ్మణ వీధి నుండి తిరిగి ఇంద్రకీలాద్రి వరకు గిరి ప్రదక్షిణ కొనసాగింది.దేశంలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు విశేషముగా ఈ కార్యక్రమంలో పాల్గొని, అమ్మవారిని స్వామివారిని దర్శించుకున్నారు.







నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ,లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ఆధ్వర్యంలో పృథ్వి దినోత్సవాన్ని పురస్కరించుకొని ' పర్యావరణ పరిరక్షణ లో ప్లాస్టిక్ రీసైక్లింగ్ పాత్ర ' అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ప్రతినిధి ,నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ సంస్థ అధ్యక్షులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 16వ తేదీ ఉదయం 11 గంటలకు వ్యాసరచన పోటీలను నిర్వహించబడతాయని 4 నుంచి 10 సంవత్సరాల్లోపు వారిని సబ్ జూనియర్స్ గానూ, 11 నుంచి 15 సంవత్సరాలలోపు వారిని జూనియర్స్ గానూ ,15 సంవత్సరాలు పైబడిన వారిని సీనియర్స్ గాను పరిణింపబడతారని ప్రతి విభాగం నుంచి ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు కన్సోలేషన్ బహుమతులు ఉంటాయని ఆసక్తి గల వారు తమ పేర్లను వెంకటరమణ కాలనీ మొదటి లైన్లో ఉన్న నైస్ కంప్యూటర్స్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని లేదా 9396861308 నెంబర్ కు సంప్రదించవచ్చని తెలిపారు

## ఈనెల 14 వ తేదీ సోమవారం నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం రద్దు

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాకర్నూలు, ఏప్రిల్ 12 :- ఈ నెల 14 వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి (ప్రభుత్వ సెలవు దినం) సందర్భంగా జిల్లాలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం రద్దు అయిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.. ప్రజలు ఈ విషయాన్ని గమనించి వ్యయ ప్రయాసలతో జిల్లా కేంద్రానికి రావొద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.




కర్నూలు నగరం లోని పట్టణ ఆరోగ్యకేంద్రం కొత్తపేట ను వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కె.వి.యెన్ . ఎస్ .అనీల్ కుమార్ గారు " తనిఖీ చేసి ఓ.పి విభాగము,మందుల గది మరియు వ్యాక్సిన్ నిల్వ యంత్రాలను పరిశీలించారు. తదుపరి వారు "జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవం" సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి డాక్టర్ పి. శాంతి కళ గారి ఆద్వర్యంలో అక్కడే ఏర్పాటుచేసిన అవగాహన సమావేశం నందు పాల్గోన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2003 నుండి ప్రతి సంవత్సరమూ ఏపిల్ 11 వ తేదీన జాతీయ సురక్షిత మాతత్వం దినోత్సవం మాతాశిశు సంక్షేమమే దేశ సౌభాగ్యం అనే నినాదం తో జరుపుకుంటున్నామని తెలిపారు , ఆరోగ్యకరమైన ప్రారంభం ? ఆశాజనక భవిష్యత్తు అను నినాదం తో అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి డాక్టర్ పి. శాంతి కళ గారు మాట్లాడుతూ ముఖ్యంగా తల్లీ బిడ్డల ఆరోగ్య పరిరక్షణ కొరకు ఈ క్రింది ఆరోగ్య సేవలపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ? గర్భిణి ఆరోగ్య సేవలు ప్రాముఖ్యత గురించి అవగాహన నవజాత శిశు ఆరోగ్య సేవలు ప్రాముఖ్యత గురించి అవగాహన? మరణాలను తగ్గించుటపై అవగాహన ?కుటుంబ సంక్షేమ సేవలపై అవగాహన ఈ కార్యక్రమంలో యునిసెఫ్ కన్సల్టెంట్ నాగేంద్ర , ఆఖఓూ డాక్టర్ ఉమా , ఆమో డాక్టర్ నాగప్రసాద్ బాబు , ఆఇఓూ శ్రీనివాసులు శెట్టి , వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి , ఆఖూ విజయరాజు, డిప్యూటీ డెమో చంద్రసేకర రెడ్డి , ఆరోగ్య విద్యాభోదకురాలు పద్మావతి , మానిటరింగ్ కన్సల్టెంట్ సుమలత , ప్రోజెక్సనిస్ట్ ఖలీల్ , ఆరోగ్య కార్యకర్తలు , అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com